http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 19 డిసెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## 2029లోనూ ఇవే..

# ఫలితాలు పునరావృతం

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు వచ్చాయి

కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని విమర్శ

ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారు

- కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్..
- 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి
- ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం
- గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం
- ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు
- మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం
- కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు..
- కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరు..
- ఆయనతో ప్రయోజనం లేదని గజ్వేల్ ప్రజలకు అర్థమైంది

హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్రియాశీలక రాజకీయాల్లో లేరని, అందుకే ఆయనతో ఎలాంటి ప్రయోజనం లేదని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు ఇచ్చారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని ఆయన అన్నారు. 12 వేలకు పైగా గ్రామపంచాయతీల్లో 7,500కు పైగా కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ఒక్క ఎన్నికను కూడా గెలవలేదని ఆయన విమర్శించారు. హరీశ్ రావు నాయకత్వం మార్చాలని చూస్తున్నారని, అందుకే కేటీఆర్ ఇప్పుడు కాంగ్రెస్ గురించి ఆలోచించడం లేదని అన్నారు. స్పీకర్ నిర్ణయాలు నచ్చకపోతే కోర్టులు ఉన్నాయని, అక్కడికి వెళ్లవచ్చని సూచించారు. కృష్ణా, గోదావరి జలాలపై - మిగతా3లో

## రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు

- బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వేధించారు
- చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లను పడేశారు
- రాష్ట్రంలో 100–150 గ్రామాల్లో బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు
- పార్టీ మారిన వాళ్లే సిగ్గులేకుండా చెప్పినా స్పీకర్‌కు వినపడటం లేదట
- పది మంది ఎమ్మెల్యేలు ఆడనా మగనా అని కూడా చెప్పుకోవడం లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



భువనగిరి(యాదాద్రి భువనగిరి జిల్లా):

రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈరోజు(గురువారం, డిసెంబర్ 18వ తేదీ) యాదాద్రి భువనగిరి జిల్లాలో నూతనంగా ఎన్నికలైన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ' రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు నడుస్తున్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లి వేధించారు. చిన్నకాపర్తిలో బ్యాలెట్ పేపర్లను పడేశారు. రాష్ట్రంలో 100–150 గ్రామాల్లో బీఆర్ఎస్ గెలిచినా కాంగ్రెస్ గెలిచినట్లు ప్రకటించారు. ఈ వ్యవహారంపై ఖచ్చితంగా కోర్టుకు వెళ్తాం. పార్టీ ఫిరాయింపులు స్పీకర్‌కు కనుబడటం లేదా.. పార్టీ మారిన వాళ్లే సిగ్గులేకుండా చెప్పినా - మిగతా3లో



### ప్రధాని మోదీకి ఒమన్

## అత్యున్నత పురస్కారం...

- 29వ అంతర్జాతీయ గౌరవం
- 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను ప్రదానం చేసిన సుల్తాన్
- రెండు రోజుల క్రితం ఇథియోపియా నుంచి కూడా అత్యున్నత గౌరవం
- భారత్–ఒమన్ మధ్య కీలక సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం
- ఇరు దేశాల 70 ఏళ్ల దౌత్య సంబంధాలకు గుర్తుగా ఈ పర్యటన

### ఆర్థికంగా సంక్షోభంలో

# విద్యుత్ రంగం

- గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయి
- తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది
- తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకుపోయాయి
- వేలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక నడ్డి విరుగుతోంది
- తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి 47 వేల కోట్ల రూపాయలు అప్పు ఉంది



న్యూఢిల్లీ

తెలంగాణ విద్యుత్ రంగం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. గత, ప్రస్తుత ప్రభుత్వాల అప్పులు తడిసి మోపెడయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు విద్యుత్ ఉత్పత్తి విషయంలో అన్ని రకాలుగా సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు, పంపిణీ సంస్థల.. అప్పుల బాటలో, నష్టాల ఊబిలో పేరుకుపోయాయని - మిగతా3లో



## కష్టకాలం ముగిసింది.. అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం

- ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించినట్లు వెల్లడి
- ప్రస్తుతం రోజుకు దాదాపు 2,200 విమానాలను నడుపుతున్నం
- పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఓసీసీ, కస్టమర్ సర్వీస్ ఇలా మాకు మద్దతు ఇచ్చిన అన్ని విభాగాల ఉద్యోగులకు ధన్యవాదాలు'



## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం.. భారత్‌కు పెనుముప్పు

- షేక్ హసీనా కుమారుడు సాజిబ్
- ఉగ్రవాద శిబిరాలు పుట్టుకు వస్తున్నాయన్న సాజిబ్ వాజేద్
- బంగ్లాలో ఉగ్రచర్యలు భారత్ వంటి దేశాలకు ముప్పేనని వ్యాఖ్య
- లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్న సాజిబ్

### రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు...

## 26 మంది మృతి

- ఇప్పటివరకు 119 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్టు వెల్లడి
- మరో 50 మంది విడుదల కోసం రష్యాతో చర్చలు జరుపుతున్నట్టు ప్రకటన
- మరణించిన వారిలో 10 మంది మృతదేహాలను స్వదేశానికి తరలింపు
- మృతుల గుర్తింపు కోసం 18 కుటుంబాల డీఎన్ఏ శాంపిళ్ల రష్యాకు పంపినట్టు వెల్లడి

## రాష్ట్రంలో బీజేపీ బలం పెరిగింది




- రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం
- గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది.
- గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది
- కాంగ్రెస్ పార్టీ అధికార బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది
- గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది

యాదాద్రి(భువనగిరి జిల్లా)

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన బీజేపీ సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ' యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సర్పంచులు 20 మంది ఉపసర్పంచ్లు 1000 వార్డులు గెలిచాం. రాష్ట్రంలో 900 సర్పంచులు 1200 ఉపసర్పంచ్లు 10,000 మంది వార్డులను గెలిచాం. గతంలో 162 సర్పంచ్ స్థానాలను ఉండేది. గ్రామీణ ప్రాంతాలలో కూడా బీజేపీ బలం పెరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికార - మిగతా3లో

# వీబీ జీ రామ్‌జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో 'వీబీ జీ రామ్ జీ' పేరుతో తీసుకువచ్చిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలు, నిరసనల మధ్య ఈ బిల్లును ఆమోదించారు. అయితే, బిల్లును స్టాండింగ్ కమిటీకి పంపించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన వ్యక్తం చేశారు. విపక్ష సభ్యుల నిరసనలపై స్పందించిన స్పీకర్.. బిల్లుపై సుధీర్ఘంగా చర్చించారని చెప్పారు. దీంతో మరింత ఆగ్రహానికి గురైన విపక్ష సభ్యులు.. బిల్లు ప్రతులను చించి పడేశారు. వీరి ఆందోళనల మధ్యే బిల్లు ఆమోదం పొందినట్లు స్పీకర్ ప్రకటించారు. ఇక లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు.



**లోక్‌సభలో గందరగోళం..**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా, డీఎంకే నాయకులు టీఆర్ బాలు, సమాజ్‌వాదీ పార్టీ నాయకులు ధర్మేంద్ర యాదవ్ సహా పలువురు విపక్ష పార్టీల సభ్యులు.. జీ రామ్‌జీ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. బిల్లుకు వ్యతిరేకంగా సభలో ఆందోళన చేపట్టారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే జాతిపితను అవమానించడమేనని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ బిల్లుతో రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ఆరోపించారు.

మరోవైపు జీ రామ్‌జీ బిల్లును కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమర్థించారు. బిల్లుపై లోక్‌సభలో మాట్లాడిన శివరాజ్ సింగ్.. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలకు నెహ్రూ పేరును పెట్టిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోందని విమర్శించారు. ప్రభుత్వానికి పేర్లు మార్చాలనే దురుద్దేశం ఉందంటూ ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలను సైతం ఆయన ఖండించారు. పేర్లు మార్చాలనే ఉద్దేశం కేవలం ప్రతిపక్ష పార్టీలకు మాత్రమే ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం కేవలం పనిపై మాత్రమే దృష్టి పెడుతోందని చెప్పుకొచ్చారాయన. వీ+బీ=జు+ూా అవినీతి సాధనం తప్ప మరొకటి కాదని, అందరితో చర్చించిన తర్వాతే కొత్త చట్టాన్ని తీసుకువచ్చామని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కామెంట్స్‌పై ప్రతిపక్ష సభ్యులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు ఎంపీలు సభ వెల్‌లోకి ప్రవేశించి.. బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బిల్లు ప్రతులను చించేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం ప్రకాశ్ బిర్లా మాట్లాడుతూ.. 'కాగితాలను చించివేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడికి పంపలేదు. దేశం మిమ్మల్ని చూస్తోంది.' అని విపక్ష సభ్యులను హెచ్చరించారు. అనంతరం సభను వాయిదా వేశారు. సభ వాయిదా పడిన తరువాత పార్లమెంట్ వెలుపల ప్రియాంక గాంధీ వాద్రా మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీ రామ్‌జీ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. 'బిల్లులోని వివరాలను చదివిన ఎవరికైనా గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎలా పూర్తి కాబోతోందో అర్థమవుతుంది. ఈ బిల్లు వలన రాష్ట్రాలపై మరింత ఆర్థిక భారం పడనుంది. రాష్ట్రాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉంది. వీ+బీ=జు+ూా పథకం పేదలకు అండగా ఉండేది. కానీ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు పేదలకు పూర్తి వ్యతిరేకంగా ఉంది.' అంటూ కేంద్ర ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు ప్రియాంక. కేంద్ర మంత్రి ఎస్పీ సింగ్ బఘేల్ మాట్లాడుతూ.. లోక్‌సభలో విపక్ష సభ్యులు వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో బిల్లు కాగితాలను చించివేశారని.. ఇది ఖండించాల్సిన అంశమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి చర్యలకు చోటు లేదన్నారు. జీ రామ్‌జీ బిల్లుపై సుదీర్ఘంగా చర్చించారని.. అయినప్పటికీ విపక్ష సభ్యులు బిల్లు ప్రతులను చించడం దారుణమన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే ఈ బిల్లును తీసుకురావడం జరిగిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ మాట్లాడుతూ.. లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు ఏమాత్రం ఆమోదనీయం కాదన్నారు. 'మీకు వ్యతిరేకించే హక్కు ఉంది. కానీ, ఈ రకమైన ప్రవర్తన సరికాదు. బిల్లు ప్రతులను చించివేయడం, విమానాలు తయారు చేయడం, స్పీకర్‌పై విసరడం సరికాదు. దేశంలోనే అతిపురాతన పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ సభ్యులు.. ఇలా ప్రవర్తించడం గర్హనీయం. బిల్లుకు పెట్టిన పేరును విపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారు. కానీ, రాముడి పేరు ఆ మహాత్మా గాంధీకి ఎంతో ఇష్టమైన పేరు. ఆయన తుదిశ్వాస విడిచే సమయంలోనూ 'హే రామ్' అనే అన్నారు.' అంటూ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# రష్యా సైన్యంలో 202 మంది భారతీయులు... 26 మంది మృతి

రష్యా సైన్యంలో 2022 నుంచి ఇప్పటివరకు 202 మంది భారతీయులు చేరారని, వారిలో 26 మంది మరణించగా, మరో ఏడుగురు గల్లంతయ్యారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవాళ రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే, కాంగ్రెస్ ఎంపీ రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలా అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఈ వివరాలు తెలిపారు. భారత్ చేపట్టిన దౌత్యపరమైన చర్యల ఫలితంగా ఇప్పటివరకు 119 మందిని రష్యా సైన్యం నుంచి విడిపించి వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వివరించారు. మరో 50 మంది భారతీయులు ఇంకా విడుదల కోసం ఎదురుచూస్తున్నారని, వారి భద్రత, సంక్షేమం, వీలైనంత త్వరగా స్వదేశానికి రప్పించేందుకు రష్యా అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు. యుద్ధంలో మరణించిన 26 మందిలో 10 మంది మృతదేహాలను భారత్‌కు తరలించినట్లు ప్రభుత్వం ధృవీకరించింది. మరో ఇద్దరి అంత్యక్రియలు భారత రాయబార కార్యాలయం సహాయంతో రష్యాలోనే స్థానికంగా పూర్తి చేసినట్లు పేర్కొంది. మరణించిన లేదా గల్లంతైన వారిలో కొందరిని గుర్తించేందుకు, 18 మంది భారతీయుల కుటుంబ సభ్యుల డీఎన్ఏ నమూనాలను రష్యా అధికారులతో పంచుకున్నట్లు మంత్రి తెలిపారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం, సైన్యం నుంచి విడుదలైన వారికి ప్రయాణ పత్రాలు, విమాన టిక్కెట్లు, ఇతర లాజిస్టికల్ మద్దతు అందిస్తోందని ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని ఇరు దేశాల నేతలు, మంత్రులు, ఉన్నతాధికారుల మధ్య జరిగిన పలు సమావేశాల్లో ప్రస్తావించినట్లు చెప్పింది. మిగిలిన భారతీయులందరినీ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని పార్లమెంటుకు హామీ ఇచ్చింది.



# శబరిమలకు రికార్డు స్థాయిలో ఆదాయం

శబరిమలలో అత్యధిక భక్తుల రద్దీ తర్వాత భారీ ఆదాయం వచ్చినట్లు దేవస్వం బోర్డు అధ్యక్షుడు కేకేక జయకుమార్ పేర్కొన్నారు. ఇందులో 106 కోట్ల రూపాయలను అమ్మకానికి కేటాయించారు. గతేడాది ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం గణనీయంగా పెరిగింది. అలాగే భక్తులకు ముందుగా చెల్లించిన డిపాజిట్ మొత్తాన్నితిరిగే చెల్లించలేదనే ఫిర్యాదుకు ప్రతిస్పందనగా..అందుకోసం ప్రత్యేక కౌంటర్ తెరవనున్నట్లు దేవస్వం బోర్డు అధ్యక్షుడు తెలిపారు.

వద్ద రద్దీ కారణంగా చాలామంది ప్రజకలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. కౌంటర్ ఆఫీసు పనిచేస్తుందని,భక్తుల మొత్తాన్ని తిరిగి అప్పగించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతానికి 500 గదులు ఉన్నాయన్నారు. సాఫ్టవేర్ కూడా మారనుంది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో గది బుక్ చేసుకోవడానికి ముందస్తు డిపాజిట్లు చెల్లించన మొత్తం తిరిగి ఇవ్వబడుతుందని అన్నారు.ఆన్‌లైన్‌లో బుక్‌చేసిన మొత్తం తిరిగి ఖాతాలో జమ చేయబడుతుందని అన్నారు.



**యథావిధిగా నియంత్రణ**

ఒక వ్యక్తికి 20 టిన్లు ఇవ్వాలనే నిర్ణయం కొనసాగుతుందని రాష్ట్రపతి అన్నారు. ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్లు కల్పించడానికి ఇలాంటి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పేదప్రజలకు అసౌకర్యం కలిగించదని అన్నారు. మండల పూజ తరువాత, ప్లాంట్ 27 న మూసివేసి అనంతరం మూడు రోజుల తర్వాత తెరుస్తానమని అన్నారు. ఈ ఏడాది దాదాపు 45 లక్షల అరవణ నిల్వల సేకరణతో తీర్థయాత్ర సీజన్ ప్రారంభమైంది. కానీ అవన్నీ అనూహ్యంగా అమ్ముడయ్యాయని అన్నారు. రోజుకు 3.5 లక్షల మేర టిన్లను విక్రయించాలని అనుకున్నా.. సగటున్న నాలుగున్నర లక్షలు పైనే అమ్ముడయ్యాయని అన్నారు. ప్రస్తుతం. ఒక మిలియన్ కంటే ఎక్కువ టిన్లు నిల్వాలు ఉన్నట్లు తెలిపారు.

## ఆ గ్రామ జనాభా 1,500..
## 3 నెలల్లో 27,000కుపైగా జననాలు!

**ముంబై:** ఆ గ్రామ జనాభా కేవలం 1,500. అయితే మూడు నెలల్లో 27,000కు పైగా జననాలు అక్కడ నమోదయ్యాయి. ఈ విషయం తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ జరిగినట్లు గుర్తించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అర్ని తహసీల్‌లోని షెందురుసాని గ్రామ పంచాయతీ జనాభా కేవలం 1,500. అయితే ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్య కేవలం మూడు నెలల్లోనే 27,397 జననాలు ఆ గ్రామంలో నమోదయ్యాయి. కాగా, ఈ విషయం తెలిసి జిల్లా ఆరోగ్య అధికారులు షాక్ అయ్యారు. ఆ గ్రామాన్ని సందర్శించారు. అసాధారణ రీతిలో నమోదైన జననాల ధృవీకరణ కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. దీంతో అతిపెద్ద జనన ధృవీకరణ పత్రాల స్కామ్ బయటపడింది. జనన, మరణ నమోదు వ్యవస్థ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేసినట్లు గుర్తించారు. గ్రామ పంచాయతీ సీఆర్ఎస్ లాగిన్ ఐడీ ముంబైకి మ్యాప్ అయ్యిందని తెలుసుకుని అధికారులు షాక్ అయ్యారు. మరోవైపు జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూడా పంచాయతీ శాఖ డిప్యూటీ సీఈవో ఆధ్వర్యంలో విచారణ కమిటీ ఏర్పాటు చేశారు. మూడు నెలల్లో నమోదైన 27,397 జననాలు, ఏడు మరణాలు గ్రామ పంచాయతీ పరిధికి వెలుపల ఉన్నట్లు ఆ కమిటీ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో జిల్లా ఆరోగ్య అధికారి ఈ స్కామ్‌పై యావత్మల్ నగర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బీజేపీ సీనియర్ నేత కిరీట్ సోమయ్య బుధవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. అక్కడ నమోదైన జననాల్లో 99 శాతం పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన వ్యక్తులవేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ఈ జననాల నమోదులన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించారు.



## ప్రధాని మోదీకి ఒమన్ అత్యున్నత పురస్కారం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. ఒమన్ పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'ది ఫస్ట్ క్లాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఒమన్'ను సుల్తాన్ హైథమ్ బిన్ తారిక్ గురువారం ప్రదానం చేశారు. గతంలో క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా వంటి ప్రపంచ ప్రఖ్యాత నేతలకు మాత్రమే ఈ పురస్కారం దక్కింది. రెండు రోజుల క్రితమే ఇథియోపియా అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న మోదీకి ఇది 29వ అంతర్జాతీయ గౌరవం కావడం విశేషం. అంతకుముందు, ప్రధాని మోదీ, ఒమన్ సుల్తాన్ హైథమ్ మధ్య మస్కట్‌లోని అల్ బరకా ప్యాలెస్‌లో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఇరు దేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జజ్రూూా) కుదరడాన్ని ఇరువురు నేతలు ఒక కీలక మైలురాయిగా అభివర్ణించారు. రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ పాల్గొన్నారు. భారత్, ఒమన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతుందని నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ 'మైత్రీ పర్వ్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే, ఇండియా-ఒమన్ బిజినెస్ ఫోరమ్‌లో పాల్గొని, ఒమన్ వ్యాపారవేత్తలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు.

## బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం..
## భారత్‌కు పెనుముప్పు



బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు వెలుస్తున్నాయని, అల్‌ఖైదాకు చెందిన వ్యక్తులు అక్కడ చురుగ్గా పనిచేస్తున్నారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వాజేద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బంగ్లాలో ఇలాంటి ఉగ్రచర్యలు భారత్‌కు పెనుముప్పు అని ఆయన హెచ్చరించారు. ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం భారత్‌కు అత్యంత ప్రమాదకరం అని అన్నారు. ప్రజాస్వామ్యాలను అణగదొక్కేలా ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. ఇస్లామిక్ పార్టీలకు అధికారం కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఈ మార్పు భారత్‌పై ప్రత్యక్ష ప్రభావం చూపనుందని తెలిపారు. లష్కరే తోయిబా కమాండర్లు బహిరంగ కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడుతున్నారని వెల్లడించారు. ఇవన్నీ భారత్‌కు ముప్పేనని, ఇది వాస్తవమని వ్యాఖ్యానించారు. జమాతే ఇస్లామీ వంటి ఇతర ఇస్లామిక్ పార్టీలకు తాత్కాలిక ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని ఆరోపించారు. అలాంటి శక్తుల ప్రభావంతో బంగ్లాదేశ్‌లో అస్థిరత నెలకొందని అన్నారు. దేశంలోని సగం మంది ఓటర్లను తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేస్తోందని ఆరోపించారు. గతంలో ఇస్లామిక్ సంస్థలపై అవామీ లీగ్ పాలనలో విధించిన ఆంక్షలను యూనస్ ప్రభుత్వం సడలిచిందని ఆయన అన్నారు. భారత్‌కు వ్యతిరేకంగా ఉన్న పాక్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు అంటకాగుతోందని విమర్శించారు. అవామీలీగ్ అధికారంలో ఉన్నప్పుడు భారత తూర్పు సరిహద్దులను ఉగ్రవాదుల నుంచి సురక్షితంగా ఉంచామని గుర్తు చేశారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం తిరిగి రావాలని, ఎన్నికలు స్వేచ్ఛగా జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కష్టకాలం ముగిసింది..
## అతిపెద్ద తుఫాను నుంచి బయటపడ్డాం



ఇండిగోలో తలెత్తిన సంక్షోభంపై ఆ సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ స్పందించారు. ఈ మేరకు ఉద్యోగులకు ఓ వీడియో సందేశాన్ని పంపారు. కష్టకాలం ముగిసిందని తెలిపారు. సంక్షోభం సమయంలో తమకు అండగా నిలిచిన సిబ్బందికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అంతేకాదు.. ఎయిర్‌లైన్ రోజువారీ సర్వీసులు పునరుద్ధరించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రోజుకు దాదాపు 2,200 విమానాలను నడుపుతున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమిష్టి కృషి, క్రమశిక్షణకు ఇది నిదర్శనమని వ్యాఖ్యానించారు. 'కష్టకాలం ముగిసింది. అతిపెద్ద సవాలును అధిగమించాం. ఇండిగో ఉద్యోగులు, మేము ఒకరికొకరం మద్దతుగా నిలిచి ఈ తుఫాన్‌ను ఎదుర్కొన్నాం. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఓసీసీ, కస్టమర్ సర్వీస్ ఇలా మాకు మద్దతు ఇచ్చిన అన్ని విభాగాల ఉద్యోగులకు ధన్యవాదాలు' అని తెలిపారు. అంతేకాదు.. పలు కారణాలు ఒక్కసారిగా ముంచుకురావడంతో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చినట్లు చెప్పారు. డిసెంబర్ 9నాటికి పరిస్థితులు చక్కబడతాయని ఉద్యోగులకు తెలియజేసినట్లు చెప్పారు. ఆ తర్వాత సంస్థ తన షెడ్యూల్‌ను పునర్నిర్మించుకుందని అన్నారు. సంస్థను మరింత దృఢంగా తీర్చిదిద్దడంతో పాటు సమస్యకు కారణాలు అన్వేషించడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. సమస్యకు మూల కారణాన్ని విశ్లేషించేందుకు విదేశీ నిపుణుడిని రంగంలోకి దింపిన విషయాన్ని కూడా సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి అంతరాయాలు ప్రపంచంలోని పెద్ద విమానయాన సంస్థలను కూడా ప్రభావితం చేసినట్లు గుర్తు చేశారు. ఇలాంటి కొన్ని సంక్షోభ పరిస్థితులు మన వ్యవస్థలను బలోపేతం చేయడానికి కూడా సాయపడతాయని అభిప్రాయపడ్డారు. సంక్షోభానికి గల కారణాలను విశ్లేషించి సంస్థను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇకపై ఉద్యోగులు ప్రశాంతంగా ఉండాలని, వారు బాధ్యతలపై దృష్టిపెట్టాలని సూచించారు. 'సంస్థలో ప్రస్తుతం 65 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. సంస్థ ఇప్పటివరకు 850 మిలియన్లకు పైగా కస్టమర్లకు సేవలందించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలను ప్రపంచానికి అనుసంధానిస్తూ అత్యంత భద్రతా ప్రమాణాలను పాటిస్తోంది. ఏ లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించామో.. ఆ విధంగానే భారత్‌లో సేవలందిస్తూనే ఉంటాము'

# కమలంలో లీక వీరులు ఎవరు?




**హైదరాబాద్ :** "మోదీతో విందులో జరిగిన చర్చల్ని బయటపెట్టిన వారెవరు?. మోదీ బయటకు చెప్పవద్దని చెప్పారు?. బయటకు చెప్పిన వారిపై చర్యలు తీసుకుంటాం".. అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఆవేశపడ్డారు. ఆయన అలా అన్నారు కానీ ఆ సమావేశంలో మోదీ ఏం చెప్పారో ఆయన కూడా ఈ మీడియా చిట్ చాట్ లో చెప్పారు. ఒడిషాలో బలమైన నేతలు లేరు కానీ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణలో అలా కలసి కట్టుగా ప్రయత్నించాలని చెప్పారు. కానీ తెలంగాణ నేతలు ఏం చేస్తున్నారు?. చివరికి మోదీతో సమావేశం వివరాలు లీక్ అయ్యాయని అంతర్గత రాజకీయాలు చేసుకుంటున్నారు. తెలంగాణ బీజేపీ రాను రాను కుంచించుకుపోతోంది. దానికి పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనంగా కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ తో లోపాయికారీ ఒప్పందాలు చేసుకున్న చోట ఆ పార్టీకి మంచి ఫలితాలు వస్తున్నాయి. కానీ తమ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉన్న చోట కూడా భారీ విజయాలు దక్కించుకోలేకపోతోంది. ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు. వారంతా మంచి మెజార్టీలతో గెలిచారు. కానీ పంచాయతీ ఎన్నికలను పట్టించుకోవడం లేదు. ఈటల రాజేందర్ మల్కాజిగిరి కన్నా హుజూరాబాద్ పైనే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. ఇతర ఎంపీలూ అంతే.ఎవరికి పదవి ఇస్తే ఎవరు అసంతృప్తికి గురవుతారోనన్న ఉద్దేశంతో అందర్నీసమానంగా ఉంచుతూ.. ప్రధాన పదవులకు పెద్దగా పోటీ పడని రామచంద్రరావును అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఈ నియామకాన్ని బీజేపీ నేతలు వేరేగా తీసుకున్నారు. అసలు పని చేయడం మానేసారు. కొంత మంది అడ్వాంటేజ్ గా తీసుకున్నారు. తెలంగాణ బీజేపీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ తో పాటు డీకే అరుణ, రఘునందన్ రావు లాంటి వాళ్లు ఉన్నారు. అందరూ ఎప్పుడూ ఒక్క మాట మీద లేరు. ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నారు. వీరిలో ఎవరికైనా అధ్యక్ష పదవి వచ్చి ఉంటే పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది. ఇప్పుడు రామచంద్రరావు చెప్పిన మాట వినరు. పార్టీ తరపున పోరాటం చేయరు. దీంతో హైకమాండ్ రామచంద్రరావు నియామకంలో చేసిన ప్రయోగం రివర్స్ అయినట్లయింది.బండి సంజయ్ నాయకత్వం ఉన్నప్పుడు ఆ పార్టీ పరిస్థితి మెరుగ్గానే ఉండేది. కానీ ఆయన ఎదుగుదల చాలా మందికి నచ్చలేదు. అందుకే నియంత్రించారు. చివరికి ఇప్పుడు అటూ ఇటూ కాకుండా అయిపోయింది. అటు ఈటలను ప్రోత్సహిస్తే బండి సంజయ్ ఒప్పుకోరు. బండి సంజయ్ ను ప్రోత్సహిస్తే ఈటల, కిషన్ రెడ్డి అంగీకరించరు. పార్టీ నేతల మధ్య ఏ మాత్రం సరిపడని ఈ రాజకీయాన్ని మోదీ ఎంతో కాలం సహించే అవకాశం లేదు. పార్టీ పరిస్థితి మెరుగుపడకపోతే ఆయన కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీ..**


మోదీతో తెలంగాణ ఎంపీల భేటీకి సంబంధించిన వివరాలు బయటకు రావడంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సీరియస్ అయ్యారు. భేటీ వివరాలను లీకు చేసినోళ్లు మెంటల్‌గాళ్లు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశ వివరాలను బయటకు చెప్పొద్దని స్వయంగా మోదీ ఆదేశించినా పట్టించుకోకపోవడం విచారకరం అంటూ మీడియాతో చిట్‌చాట్‌లో అన్నారు. లీకులు ఇచ్చిన ఎంపీలెవరో మీడియా ప్రతినిధులు చెప్తే.. వారిపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఐతే ఇక్కడే కొత్త చర్చ జరుగుతోంది. మోదీతో మీటింగ్ వివరాలు బయటపెట్టిన వాళ్లను మెంటల్‌గాళ్లు అంటూ కిషన్ రెడ్డి సంభోదించారంటే.. విషయం ఎంత సీరియస్సో.. జాతీయ నాయకత్వం ఎలాంటి తీరుతో ఉందో అర్థం అవుతుందనే చర్చ.. సొంత పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా.. మోదీ సమావేశ విషయాలను బయటపెట్టింది ఎవరనేది మిస్టరీగా మారింది. ప్రధానితో సమావేశం అయిన వారిలో.. తెలంగాణతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ఎంపీలు కూడా ఉన్నారు. ఇందులో సమావేశ వివరాలను బయటపెట్టాల్సిన అవసరం ఎవరికి ఉందన్న దానిపై ఆరా తీస్తున్నారని తెలుస్తోంది. కర్ణాటక, కేరళ ఎంపీలకు.. తెలుగు రాష్ట్రాల్లో మీడియా ప్రతినిధులతో పెద్దగా పరిచయం ఉండే అవకాశం లేదు. దీంతో తెలుగు రాష్ట్రాల ఎంపీలే.. ఈ విషయాలను బయటపెట్టి ఉంటారనే డిస్కషన్ నడుస్తోంది. దీంతో లీకు వీరుడు ఎవరనేది తెలుసుకునే ప్రయత్నంలో బీజేపీ నేతలు ఉన్నారట. మరి అది ఎవరో తెలిస్తే.. అసలు విషయం తేలితే.. ఎలాంటి చర్యలు ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది.

# పరిషత్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్




**హైదరాబాద్ :** తెలంగాణలో పంచాయతీ ఎన్నికల పోరు ముగిసింది. మూడు విడతల్లో ఎన్నికల ప్రక్రియ జరిగింది. చివరి విడత పోలింగ్ బుధవారం పూర్తయింది. అయితే, పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మూడు విడతల్లోనూ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులుగా పోటీ చేసిన సర్పంచ్ లు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. అయితే, ఇదే ఊపులో జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలనుసైతం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. మండల పరిషత్ (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ (జడ్పీటీసీ) ఎన్నికలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ భావిస్తుంది. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వానికి చెప్పిందని సమాచారం. దీంతో ఈ నెలాఖరులో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు.. తొలుత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందట. అన్నీ అనుకూలిస్తే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వంలోని ముఖ్యులు పేర్కొంటున్నట్లు సమాచారం.పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని పల్లె ప్రజలు అధికార పార్టీ వైపే ఉన్నారని నిరూపించింది. ఇదే వేడిలో మున్సిపల్ ఎన్నికలను నిర్వహించి పట్టణ ప్రాంత ప్రజలుసైతం కాంగ్రెస్ ప్రభుత్వం వైపే ఉన్నారని స్పష్టం చేయాలని కాంగ్రెస్ పెద్దల ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్నీ కుదిరితే జనవరిలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే, పార్టీ పరంగా జరిగే మున్సిపల్ ఎన్నికలకు ముందే బీసీ రిజర్వేషన్లపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న అంశంపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.వాస్తవానికి పంచాయతీ ఎన్నికల్లోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ప్రత్యేకంగా జీవో 9 జారీ చేసింది. అయితే, మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించరాదని, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక ఎన్నికలను నిర్వహించుకోవచ్చునని కోర్టులు స్పష్టం చేశాయి. దీంతో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను నిలిపివేశాయి. మరోవైపు.. పంచాయతీలకు పాలక వర్గాలు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయే ప్రమాదం ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పని పరిస్థితుల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు లేకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లింది. అయితే, మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.మున్సిపల్, పరిషత్ ఎన్నికలు పార్టీ గుర్తుపై నిర్వహించే ఎన్నికలు కావడంతో బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని కోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే తొలుత మున్సిపల్, ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం జనవరి మొదటి వారంలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల సమాచారం.

# మూడో డిస్కం రెడీ



**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాను మరింత మెరుగుపరచడానికి, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఉన్న రెండు డిస్కంలపై భారాన్ని తగ్గించి, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే దీని లక్ష్యం. ఈ కొత్త డిస్కం ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడంలో సహాయపడుతుంది. త్వరలోనే ఇది ఏర్పాటు కానుందని సమాచారం.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అభివృద్ధికి అనేక సంస్కరణలు, నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్.. ప్రజల సంక్షేమం కోసం కూడా పలు పథకాలు ప్రారంభించింది. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం తెలంగాణలో రెండు విద్యుత్ పంపిణీ సంస్థలు ఉన్నాయి. వీటికి తోడుగా.. మూడో డిస్కం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని అంటున్నారు.ప్రస్తుతం తెలంగాణలో ఉన్న ఈ 2 డిస్కంల పరిధి చాలా ఎక్కువగా ఉండటమే కాక.. విద్యుత్ డిమాండ్ కూడా భారీగా పెరగడం వల్ల ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రస్తుతం టీఎస్ఎస్‌పీడీసీఎల్ టీఎస్ఎన్‌పీడీసీఎల్ ద్వారా విద్యుత్ పంపిణీ జరుగుతోంది. త్వరలోనే వీటి సరసన మరో డిస్కం చేరనుంది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు.. వ్యవసాయం, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఉచిత విద్యుత్ సరఫరా వంటి పథకాలను ప్రవేశపెట్టింది. వీటి వల్ల.. ప్రస్తుతం ఉన్న టీఎస్ఎస్‌పీడీసీఎల్, టీఎస్ఎన్‌పీడీసీఎల్ డిస్కంలపై ఆర్థిక భారం పెరిగింది.దీన్ని తగ్గించడంతోపాటు.. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని సంస్కరించడం కోసం మూడో డిస్కం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న సదరన్, నార్తర్న్ డిస్కంస్ తో పాటు త్వరలోనే ఏర్పాటు చేయబోతున్న ఈ కొత్త డిస్కం పనిచేయనుంది. మూడో డిస్కం ఏర్పాటు వల్ల విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్థిక సమస్యలు తగ్గడమే కాక.. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవకాశం లభిస్తుందని అంటున్నారు.

## 2029లోనూ ఇవే..

## ఫలితాలు పునరావృతం

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీలో మూడు రోజులు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. నదీ జలాల విషయంలో మాట్లాడేందుకు కేసీఆర్ మీడియా ముందుకు రానున్నారని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. నదీ జలాలు, ప్రాజెక్టులపై చర్చిద్దాం రండి అంటూ కేసీఆర్‌కు ముఖ్యమంత్రి ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు కోరితే అప్పుడు అసెంబ్లీ సమావేశాలు పెడతానని అన్నారు. బురదజల్లి పారిపోవడం కాదు.. నీటి వాటాల్లో ఎవరి హయాంలో అన్యాయం జరిగిందో చర్చిద్దాం రావాలంటూ కేసీఆర్‌కు సవాల్ విసిరారు సీఎం రేవంత్. 'కృష్ణా జలాలపై ప్రతిపక్ష నేతగా లేఖ రాయండి. కృష్ణా జలాల్లో ఎవరు అన్యాయం చేశారో చర్చకు సిద్ధం. గోదావరి, కృష్ణా జలాలపై సభలో చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఉమ్మడి రాష్ట్రంలో కంటే బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ ద్రోహం చేశారు. మీరు చేసిన ద్రోహాన్ని ఆధారాలతో సహా నిరూపిస్తాం.' అని రేవంత్ అన్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నిక పోరు ముగిసింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా చాటింది. పెద్ద సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంది. గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలియజేయ డంతో పాటు.. రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపైనా కీలక కామెంట్స్ చేశారు.

**కేటీఆర్ వచ్చాక బీఆర్ఎస్ గెలవలేదు..**

కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జరిగిన ఏ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను తప్పించాలని హరీష్ రావు వర్గం సోషల్ మీడియాలో ప్రచారం మొదలు పెట్టిందని.. అందుకే ఆ విషయం చర్చకు రాకుండా కేటీఆర్ జిల్లాల పర్యటనలు మొదలు పెట్టారని అన్నారు. ఇదిలాఉంటే.. ఫార్ములా ఈ రేస్ కేసుపైనా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందన్నారు. అరవింద్ కుమార్‌కు సంబంధించి అనుమతి రావాల్సి ఉందన్నారు. డీవోపీటీ నుంచి అనుమతి రాగానే చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. మెస్సీ ఈవెంట్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమం అని సీఎం స్పష్టం చేశారు. మెస్సీ ఈవెంట్‌కు తాను గెస్ట్ మాత్రమేనని చెప్పారు. సింగరేణి యాజమాన్యం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందన్నారు. ఫుట్‌బాల్ ఆడించాలనే తన మనవడిని తీసుకెళ్లినట్లు సీఎం వివరించారు. తాము పబ్బులు, గబ్బుల చుట్టూ తిప్పలేదన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అద్భుతమైన ఫలితాలు సాధించిందని అన్నారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. 12,702 పంచాయతీలకు 7,527 చోట్ల కాంగ్రెస్, 808 చోట్ల కాంగ్రెస్ రెబల్స్ గెలుపొందారని వెల్లడించారు. 66 శాతం ఫలితాలు కాంగ్రెస్, రెబల్స్ సాధించారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో ఒక కూటమిగా పోటీ చేస్తే, బీఆర్ఎస్ పార్టీకి 3,511, బీజేపీకి 710 స్థానాలు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించినట్లుగా అర్థమైందని అన్నారు. 94 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పంచాయతీ ఎన్నికలు జరిగితే 87 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించిందని అన్నారు.

ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే పెద్దల సూచనను తాము పాటిస్తామని, ప్రతిపక్షాలకు మాత్రం ఇంకా అహంకారం తగ్గలేదని విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలు ఈ విజయానికి కారణమని అన్నారు.

## ఆర్థికంగా సంక్షోభంలో విద్యుత్ రంగం

-మొదటిపేజీ తరువాయి

వేలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని మోయలేక నడ్డి విరుగుతోందని అన్నారు. విద్యుత్ సంస్థలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేసిందని.. రూ.30 వేల కోట్లకు పైగా అప్పు ఉందని చెప్పారని కేంద్రమంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కంపెనీకి 47 వేల కోట్ల రూపాయలు అప్పు ఉందన్నారు. విద్యుత్ డిమాండ్ రోజు రోజుకు పెరుగుతోందని.. విద్యుత్ సంస్థల అప్పుల పరిస్థితి కూడా పెరుగుతోందని తెలిపారు. ఒకపూట వర్షాలు, గాలులు వస్తే హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఆగిపోతుందన్నారు. కంపెనీలను ఆహ్వానిస్తున్న తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యుత్ లేకపోతే కంపెనీలు రావన్నారు. పాత బకాయిల విషయంలోనూ ఎటువంటి ఆలోచన చెయ్యడం లేదని విమర్శించారు. నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. గ్లోబల్ హబ్‌గా మారాలంటే విద్యుత్ చాలా కీలకమని చెప్పుకొచ్చారు. కొత్త డిస్కంల ఏర్పాటుపై కాకుండా.. విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి పెట్టాలన్నారు. మనిషి మనుగడ, వ్యవస్థ మనుగడకు విద్యుత్ అత్యంత కీలకమని చెప్పుకొచ్చారు. విద్యుత్ ప్రాథమిక అవసరంగా మారిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. 74 శాతం విద్యుత్ థర్మల్‌తోనే జరుగుతోందని అన్నారు. గతంలో ఏపీ, తెలంగాణలో విద్యుత్ కోతలు ఉండేవని గుర్తుచేశారు. మోదీ పీఎం కాకముందే విద్యుత్ కోసం ఆందోళనలు జరిగాయన్నారు. ఇపుడు 24/7 విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. ఇప్పుడు వన్ నేషన్ – వన్ గ్రిడ్‌తో అనుసంధానం జరిగిందని చెప్పారు. తెలంగాణలో విద్యుత్ కేబుల్స్ వ్యవస్థ బలోపేతం కోసం కొత్త టెక్నాలజీ అందించామన్నారు. కేంద్రం తెలంగాణాకు అనేక రకాలుగా సహకారం అందించిందని తెలిపారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల పవర్ జనరేషన్ చెయ్యాలని కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి కంపెనీ డీఎమ్ఎఫ్ కింద నిధులు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉందని కేంద్రమంత్రిపేర్కొన్నారు.

**ఎమ్మెల్యేల అనర్హత అంశంపై..**

ఎమ్మెల్యేల విషయంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం దురదృష్టకరమని కేంద్రమంత్రి అన్నారు. ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఇచ్చిన తీర్పును పునరాలోచన చేయాలని కోరారు. పార్టీలు మారినట్టు ఎమ్మెల్యేలు, పత్రికలు ప్రకటించాయని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేశారన్నారు. రాజ్యాంగంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గౌరవం లేదని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ.. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అదే పని చేస్తోందన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో గతం కంటే బీజేపీకి చాలా బలం పెరిగిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

## రాష్ట్రంలో చిల్లర రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

స్పీకర్ కు వినపడటం లేదట. పది మంది ఎమ్మెల్యేలు ఆడనా మగనా అని కూడా చెప్పుకోవడం లేదు. ఏ పార్టీనో చెప్పుకోవడం లేదు. 70 ఏళ్లు నిండిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి పార్టీ మారాల్సిన అవసరం ఏం వచ్చింది. అసెంబ్లీలో మొఖం చాటేస్తున్నారు. రేవంత్ రెడ్డి మూడు ఫీట్లున్నా ముప్పై ఫీట్ల డైలాగులు కొడతాడు. అడ్డమారి గుడ్డిదెబ్బలో రేవంత్ సీఎం అయిండు. కేసీఆర్ పై కాంగ్రెస్, బీజేపీ వాళ్లకు కూడా కోపం లేదు. జనవరిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడదాం. కేసీఆర్ హయాంలో కేంద్రం ఉత్తమ పంచాయతీల అవార్డులు ఇస్తే తెలంగాణకే 30 శాతం వచ్చాయి. రేవంత్ రెండుసార్లు రైతుబంధు ఎగ్గొట్టాడు. ప్రభుత్వాన్ని నడిపేందుకు రేవంత్ కు చేతకావడం లేదు. కరోన సమయంలో ఏ సంక్షేమ పథకం ఆగలేదు. కేసీఆర్ సీఎం అయ్యే నాటికి 72 వేల కోట్ల అప్పు ఉంది. పదేళ్ల తర్వాత రెండు లక్షల ఎనభై వేల కోట్లు అప్పు అయిందని కాగ్ చెప్తోంది.. కానీ కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఆరేడు లక్షల కోట్ల అప్పు అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఏనాడు ఓట్ల కోసం కాంగ్రెస్ నేతల్లా కేసీఆర్ అబద్ధాలు చెప్పలేదు. బీఆర్ఎస్ గెలిచిన చోట్ల సంక్షేమ పథకాలు అమలు చేయమని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అంటున్నారు.. అదేం రేవంత్ అత్త సొమ్ము కాదు.. రేవంత్ డబ్బులు ఇవ్వడం లేదని ప్రపంచ బ్యాంకుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉత్తరం రాస్తున్నారు. ప్రతీ జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తాం. సర్పంచులపై కేసులు వేసినా భయపడాల్సిన పరిస్థితి లేదు' అని విమర్శించారు.

## 'తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ బలం పెరిగింది'

-మొదటిపేజీ తరువాయి


బలంతో, అవినీతి, అరాచకంతో గెలిచింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ పథకాల పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది వారి అవినీతి గురించి వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో మినిస్టర్ పీఏలు తుపాకులు పెట్టి బెదిరిస్తున్నారు, రాజ్యాంగం మీద గౌరవం లేని వ్యక్తి రాహుల్ గాంధీ.

సంపాదకీయం

# రాహుల్ నాయకత్వంపై అసంతృప్తి పెరుగుతున్నదా!

పార్లమెంట్‌లో తన పనితీరుతో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా దాదాపు అన్ని రాజకీయ పక్షాల నుండి అభినందనలు అందుకుంటున్నారు. సోదరుడు రాహుల్ గాంధీ కన్నా ఆమె పరిణితితో వ్యవహరిస్తున్నారనే అభిప్రాయం పలువురిలో కలుగుతుంది. మరోవంక రాహుల్ గాంధీ నాయకత్వం పనితీరు పట్ల సొంత పార్టీ నేతల నుండే విముఖత వ్యక్తం అవుతున్నది. ఈ పరిణామాలు రాహుల్ గాంధీలో అసహనాన్ని పెంచుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హిందీలో ఆమె ప్రసంగాలు అర్ధవంతంగా ఉంటున్నాయని, ప్రభుత్వ విధానాలపై సున్నితంగా విమర్శలు చేస్తూనే బాధ్యతాయుతంగా మాట్లాడుతున్నారని, పైగా నిర్మాణాత్మక సూచనలు కూడా చేస్తున్నారనే అభిప్రాయం కలుగుతుంది. ఆమె ఏ అంశంపై ప్రసంగం చేసినా ముందుగా తగు విధంగా తయారై, నోట్స్ పట్టుకొని అందరినీ ఆకట్టుకొనే విధంగా మాట్లాడుతున్నారని అభిప్రాయం కలుగుతుంది. పైగా, ఆమె తన వయనాడ్ నియోజకవర్గానికి కేంద్రం సహాయం కోరుతూ అమిత్ షా, జెపి నడ్డా వంటి సీనియర్ కేంద్ర మంత్రులను కలవడం, హెూం వ్యవహారాల పార్లమెంటరీ కమిటీలో చురుకైన సభ్యురాలుగా వ్యవహరించడం గమనిస్తుంటే రాహుల్‌కు పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తున్నారని స్పష్టం అవుతుంది. పైగా, సమావేశాలలో పార్టీలకు అతీతంగా తోటి ఎంపిలతో స్నేహపూర్వకంగా సంబంధాలను ఏర్పరచుకుంటున్నారు. అందుకు పూర్తి విరుద్ధంగా, రాహుల్ సాధారణంగా అధికార పార్టీ నేతలపట్ల కఠినంగా, దూరంగా ఉంటారు. రాష్ట్రాల నుండి సొంత పార్టీ నేతలకు సైతం ఆయన అందుబాటులో ఉండటం లేదు. ఆయనను కలవాలంటే ఆయనకు సన్నిహితులైన కొందరు నాయకులను ప్రసన్నం చేసుకోవాల్సి ఉంటుంది. రాహుల్ లేవనెత్తే అంశాలపై ప్రభుత్వం నుండి తీవ్రమైన దాడులు ఎదురు కావడమే కాకుండా ఇండియా కూటమి పక్షాల నేతల నుండి కూడా సంఘీభావం ఎదురు కావడం లేదు. చివరకు సొంత పార్టీ నేతలు సైతం పట్టించుకోవడం లేదు. అదానీ, -అంబానీ గుత్తాధిపత్యం లేదా 'ఓటు చోరీ' గురించి ఆయన పల్లవి అయినా, ఆయన సమస్యల ఎంపిక అయినా గందరగోళంగా ఉంటుందని, లోతుగా పరిశోధన చేస్తున్నట్లు ఉండటం లేదని, అప్రయత్నంగా ప్రభుత్వంపై పరుషంగా చేస్తున్న పలు విమర్శలు కాంగ్రెస్ పార్టీనే ఆత్మరక్షణలో పడవేస్తున్నవని పలువురు సొంత పార్టీ నేతలే వాపోతున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత, ట్రంప్ కారణంగా భారతదేశం లొంగిపోయిందని రాహుల్ ప్రధాని నరేంద్ర మోడీని ఎగతాళి చేశారు. భారత ఆర్ధిక వ్యవస్థను 'చనిపోయినట్లు' అమెరికా అధ్యక్షుడు చేసిన వర్ణనను ఆమోదిస్తూ విమర్శలు గుమ్మరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీని ఎగతాళి చేసే హడావుడిలో జాతీయవాద భావాలను కించపరుస్తున్నామనే అంశాన్ని రాహుల్ మర్చిపోయారని కాంగ్రెస్ వర్గాల నుండే అసంతృప్తి వ్యక్తం అవుతుంది. మరోవైపు, ఆపరేషన్ సిందూర్‌పై తన పార్లమెంటు ప్రసంగంలో ప్రియాంక సంయమనంతో, ఉగ్రవాదులు బైసరన్ లోయలోకి ప్రవేశించడానికి అనుమతించిన భద్రతా లోపాలకు ఎవరైనా జవాబుదారీగా ఉండాలని అంటూ సంబంధిత అంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వాన్ని సున్నితంగా విమర్శిస్తూనే దేశ ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా ఆమె జాగ్రత్త పడుతున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావాలన్న నరేంద్ర మోడీ ప్రభుత్వ ప్రతిపాదనపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న ప్రభుత్వ ప్రతిపాదన వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని అంటూ సున్నితంగా ప్రశ్నించారు. పైగా, పేరు మార్చడం వల్ల కొత్తగా స్టేషనరీ, బోర్డుల ముద్రణకు అదనపు ఖర్చు తప్ప ప్రయోజనం ఏముంటుందని ఎద్దేవా చేశారు. రాహుల్ నాయకత్వంపై పెరుగుతున్న అసంతృప్తి కారణంగా సాధారణంగా సౌమ్యులైన కాంగ్రెస్ సీనియర్ నేతలలో సైతం అసహనాన్ని కలిగిస్తున్నది. ఇప్పటికే ఆమెను చూస్తుంటే ఇందిరా గాంధీ గుర్తు వస్తుందని అనుకుంటున్న కాంగ్రెస్ యువ నేతలకు ప్రియాంక గాంధీలో మరో అవకాశం కనిపిస్తోంది. రాహుల్ నిశితంగా తరచూ విమర్శలు కురిపించే బిలియనీర్ గౌతమ్ అదానీతో బహిరంగంగా సహవాసం చేస్తున్నట్లు కనిపించడానికి కూడా పలువురు కాంగ్రెస్ నేతలు వెనుకాడటం లేదు. భోపాల్‌లో జరిగిన అదానీ కంపెనీ డైరెక్టర్ వివాహానికి దిగ్విజయ్ సింగ్ హాజరు కాగా, సుశీల్ కుమార్ షిండే తన సొంత మనవరాలి వివాహంలో వివాదాస్పద పారిశ్రామికవేత్తతో కలిసి ఫోజులిచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదానీలు, అంబానీలు ఇద్దరితోనూ ఒప్పందాల కోసం వెంటపడుతున్నారు. కాంగ్రెస్ మిత్ర పక్ష ఎంపిలైన సుప్రియా సులే, మహువా మొయిత్రా బిజెపి ఎంపి కంగనా రనౌత్‌తో కలిసి మాజీ కాంగ్రెస్ సభ్యుడు, బిజెపి ఎంపి నవీన్ జిందాల్ కుమార్తె వివాహంలో బాలీవుడ్ పాట 'దీవాంగి దీవాంగి'కి వేదికపై నృత్యం చేశారు. తాజాగా బీహార్‌లో ఇండియా కూటమి ఘోర వైఫల్యానికి రాహుల్ గాంధీ కారణం అంటూ ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున ఖర్గే అయితే ఎన్నికల తర్వాత సోనియా గాంధీని కలిసి రాహుల్ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ కొడుకును మందలించమని కోరినట్లు తెలుస్తోంది. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా కూడా రాహుల్, ఆయన చుట్టూ ఉన్న బృందం దుందుడుకు చర్యల కారణంగానే కాంగ్రెస్‌తో పాటు, మిత్రపక్షాలు నష్టపోయిన్నట్లు ఖర్గే స్పష్టం చేస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ వంటి వారిని ఎంతో కష్టపడి 'ఇండియా కూటమి' లోకి తీసుకు వస్తే వెళ్లిపోయేటట్లు చేశారని కూడా వాపోతున్నారు. తాజాగా కాంగ్రెస్ లో జాతీయ స్థాయి నాయకత్వ సంక్షోభాన్ని ఎత్తిచూపినందుకు ఒడిశాలో పార్టీ సీనియర్ నేత మొహమ్మద్ మోకిమ్‌ను 'పార్టీ వ్యతిరేక కార్యకలాపాల' కారణంగా పార్టీ నుండి బహిష్కరించారు. పార్టీ పునరుజ్జీవనం కోసం లోతైన నిర్మాణాత్మక, సంస్థాగత, సైద్ధాంతిక పునరుద్ధరణకు పిలుపు ఇవ్వడంతో పాటు ఖర్గే వంటి వృద్ధతర నేతలను పక్కన పెట్టి ప్రియాంకకు జాతీయ నాయకత్వం ఇవ్వాలని సూచిస్తూ నేరుగా సోనియా గాంధీకి లేఖరాయడం సహజంగానే పార్టీ నాయకత్వానికి ఆగ్రహం కలిగించింది. పార్టీ తనపై చర్య తీసుకుంటుందని తెలిసి కూడా మోకిమ్ ఉద్దేశపూర్వకంగానే ఆ విధమైన విమర్శలు చేశారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 'కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎప్పుడూ 'దారో మత్' అని అంటారు. పార్టీని ప్రభావితం చేసే సమస్యలను ఎత్తిచూపుతూ సోనియా గాంధీకి లేఖ రాయడానికి నేను ఆయన నినాదం నుండి ప్రేరణ పొందాను. పార్టీ దానిని అంగీకరించలేదు. నన్ను కాంగ్రెస్ నుండి బహిష్కరించింది. నేను ఇంకేమీ చెప్పలేను' అని మోకిమ్ తన బహిష్కరణ తర్వాత నిస్సహాయతను వ్యక్తం చేశారు. సోనియా గాంధీకి రాసిన తీవ్రమైన లేఖలో, మోకిమ్ తప్పుడు నాయకత్వ ఎంపికలు, అగ్ర నాయకత్వం- కార్యకర్తల మధ్య దూరం పెరగడం, యువతతో కనెక్ట్ కాలేకపోవడం కారణంగానే కాంగ్రెస్ వరుసగా దెబ్బలు తింటున్నట్టు వివరించారు. పలు రాష్ట్రాల్లో పార్టీ ఇటీవల జరిగిన ఎన్నికల పరాజయాలపై, మోకిమ్ మాట్లాడుతూ 'లోతైన సంస్థాగత డిస్‌కనెక్ట్' ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మల్లికార్జున్ ఖర్గే (83) వయస్సును ఉదహరిస్తూ ఆయన నాయకత్వాన్ని మోకిమ్ ప్రశ్నించారు. రాహుల్ గాంధీని మూడు సంవత్సరాలుగా కలవడానికి తాను చేసిన విఫల ప్రయత్నాన్ని కూడా మోకిమ్ ఈ సందర్భంగా ఎత్తి చూపారు. అందుకు అడ్డుగా నిలబడుతున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తనకు ఇష్టమైన వారిని తప్ప దగ్గరకు రానీయడంలేదని విమర్శించారు. శశిథరూర్ వంటి నాయకులు దూరంగా ఉండడానికి సైతం వేణుగోపాల్ వంటి వారనే అభిప్రాయం బలపడుతుంది. అటువంటి నేతలతో రాహుల్ నేరుగా చర్చించే ప్రయత్నం చేయకపోవడం పార్టీ నాయకత్వంలో అగాథాన్ని పెంచుతుంది. రాహుల్ గాంధీని కలిసేందుకు సుదీర్ఘకాలం ప్రయత్నించి, విఫలమైన ప్రస్తుత అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వా శర్మ కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరారు. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ సైతం కాంగ్రెస్ ధోరణితో విసుగు చెందే పార్టీకి దూరం అయ్యారు. ప్రజలతో సంబంధం లేని నాయకులను దగ్గరకు చేర్చుకుని, ప్రజలను ప్రభావితం చేయగల వారిని దూరంగా పెడుతూ ఉండటం కారణంగానే కాంగ్రెస్ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందనే వాస్తవాన్ని గ్రహించలేకపోతున్నారు.

# అసమాన్యుడు పొట్టి శ్రీరాములు




ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు విషయం ప్రస్తావనకు వస్తే, అమరజీవిగా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష గుర్తుకు రాక మానదు. 1952 డిసెంబర్ 19న భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు గురించి పార్లమెంట్ లో ప్రకటన చేశారు. ఈ విషయం గురించి మననం చేసు కోవాలంటే పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యం. మహాత్మా గాంధీ వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలి, జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. ఆ లేఖకు శ్రీరాములు స్పందిస్తూ, ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు.దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది. ఆయన దీక్షను చేపట్టాక, విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు...1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. శ్రీరాములు ఒక సందర్భంలో.. "నేను చచ్చిపోవాలని చెయ్యడం లేదు. మనకు న్యాయమైన హక్కు ఉన్నదనటం కోసం చేస్తున్నాను. అదివస్తే సంతోషిస్తాను. రాకపోతే చచ్చిపోతాను. నేను పోతే దీన్ని సాధించటానికి ఎవరికైనా అవకాశం ఉండవచ్చు" అన్నారని (ఆంధ్ర పత్రిక: 18 డిసెంబర్ 1952)లో పేర్కొన బడింది. ప్రకాశం పంతులు మాటల్లో చెప్పాలంటే.. "ఉపవాసం చెయ్యడానికి ఎవ్వరూ స్థలం ఇవ్వకపోతే అట్టలు కట్టుకొని, వీధుల్లో తిరిగి ప్రాణాలైనా అర్పిస్తానన్న పట్టుదల గల మనిషి శ్రీరాములు". ఆయనకు ఆశ్రయం ఇచ్చేందుకు బులుసు సాంబమూర్తి ముందుకు వచ్చారు. పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు. 1952 అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15వ తేదీ వరకు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. మద్రాసు లేకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. 11 జిల్లాలు, బళ్ళారి జిల్లాలోని 3 తాలూకాలు ఇందులో భాగంగా ఉంటాయని ప్రకటించారు. శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలతో పాటు, బళ్ళారి జిల్లాలోని రాయదుర్గం, ఆదోని, ఆలూరు తాలుకాలను కలుపుకుని 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. బళ్ళారి జిల్లాలోని బళ్ళారి తాలూకాను ఎల్.ఎస్ మిశ్రా సంఘం నివేదిక ననుసరించి మైసూరు రాష్ట్రంలో కలిపేసారు. 1937 నాటి శ్రీబాగ్ ఒడంబడిక ననుసరించి కొత్త రాష్ట్రానికి కర్నూలు ముఖ్యపట్టణం అయింది. టంగుటూరి ప్రకాశం ముఖ్యమంత్రి అయ్యారు. సి.ఎం. త్రివేది గవర్నరు అయ్యారు. నెహ్రూ చేతుల మీదుగా జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో ఆంధ్రుల చిరకాల స్వప్నం ఫలించింది.

# భారతీయ గ్రంథాలు కీర్తి సంకేతాలు

"అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక" అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంత మైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళ యితే, గ్రంధ ఆయు ప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంధ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వ హించే ఆచారం కొనసాగుతున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంధానికి వయసు అనేది లేదు. అపౌరుషే యాలని భావించే వేదాలు మొదలుకుని, 2300ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్ధశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి', పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్య శాస్త్రం', హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వసువును బట్టి ఎంతకాలం మన గలుగుతుందో నిర్ణయ మవుతుంది. తాళపత్ర, బూర్జపత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి శిథిలా లైతే, తిరిగి ప్రతి లేఖనాలవుతాయి. మనిషి అజ్ఞానంతోనో , తెలియకో, విలువ స్వార్థపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదు కదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన ఆరిస్టాటిల్, మన దేశ తత్వ సాహిత్యన్ని తిరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, ఆఫ్ఘనిస్టాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రౌతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరి ణామ క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథ రూపం సంతరించుకున్నాక, ప్రపం చంలో ఏ జాతీ, ఏ దేశం, భారత దేశానికి సాటి రావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృ తిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాల యాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన.ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహుకష్టంతో కూడుకునేది. గురువుకు ప్రాధాన్యత ఉండడం వల్లే గురు: బ్రహ్మ, గురుర్విష్ణు అన్న సూక్తి పుట్టుకొచ్చింది. దానిని ప్రసుతం గ్రంథానికి వర్తింప చేయవచ్చు. గ్రంథాలయం అందుబాటు వల్ల దూరవిద్యా విధానం కూడా అమలు లోనికి వచ్చింది. ముద్రణా యంత్రాల ఆధునీకరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అందమైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు" ఉపయోగ పడుతున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గు ముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంత విస్తృతం, ప్రపంచ వ్యాపితం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మి కాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతి వ్యక్తి, ప్రత్యేక గ్రంథం లోకి వెళితే, అది బాహ్య ప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ముద్రణ వల్ల గ్రంథానికి విలువ ఏర్పడింది కనుక, డిమాండును బట్టి, వ్యాపారాత్మకత కారణంగా అధిక ధరల ప్రపంచం ఏర్పడుతున్నది. తొలి హైదరాబాద్ బుక్ ఫెయిర్ 1985లో హైదరాబాద్ లోని అశోక్ నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో జరిగింది. అనంతరం నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవ్ మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్ తదితర ప్రాంతాల్లో బుక్ ఫెయిర్లు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి తెలంగాణ కళా భారతి (ఎన్టీఆర్ గ్రౌండ్స్)లో పుస్తక ప్రదర్శన నిరంతరం కొనసాగుతోంది. ప్రతి ఏటా హైదరాబాద్? వాసులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే హైదరాబాద్ బుక్?ఫెయిర్ ఈ నెల 19 నుంచి అట్టహసంగా ప్రారంభం కానుంది. ఇందిరా పార్క్? సమీపంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 19 నుంచి 29 వరకు 38వ జాతీయ పుస్తక ప్రదర్శన జరగుతున్నది. 19న సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభమవుతుందని బుక్ ఫెయిర్ సొసైటీ అధ్యక్షుడు కవి యాకూబ్ తెలిపారు. పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు కావాల్సిన పుస్తకాలు, రచయితలకూ, వారు అక్కడే ఉండి పుస్తకాలు అమ్ముకునే సదుపాయం గల ప్రత్యేక స్టాల్, రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 1 నుంచి రాత్రి 9 గంటల వరకు, శని, ఆదివారాలు, సెలవు రోజుల్లో సైతం బుక్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. 300కు పైగా స్టాళ్లు, విభిన్న భాషల పుస్తకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక సమీక్షలు ఉంటాయి. బహు భాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొక విజ్ఞాన విశ్వమే కదా. అందుకే చాలామందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జారతలో కొలిచినట్లే, గ్రంథాలను పరమ పవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనే వారు, చదివే వారు, సంరం భాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీ కారుల బృందాలు ఒక్క చోట కలిసి పండుగ చేసుకునే భాగ్యనగర పుస్తక మేళాకు వెళ్ళిన వారికి మరచిపోలేని అనుభూ తులను మిగులుస్తుంది

# జనబాంధవుడు కొర్వి కృష్ణస్వామి

కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్. ఈ పేరు చాలామంది విని ఉండకపోవచ్చు. ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయనకు సంబంధించి ఒక రంగం గురించి చెప్పి, మిగిలిన వాటిని చులకన చేస్తే అది ఆత్మ ద్రోహము అవుతుంది. ఆయన స్పృశించని అంశం లేదు. కాలూనని రంగం లేదు. ఏ అంశంలో లోతుగా అధ్యయనం చేసినా, అది పి.హెచ్.డి. సంపాదించి పెడుతుంది. రాజకీయ నాయకునిగా, హైదరాబాద్ మేయర్ గా, సిటీ మాస్టర్ ప్లానర్‌గా, బి.సి. సంఘాల స్థాపకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా, ముదిరాజ్ కుల బాంధవునిగా, పాఠశాలల స్థాపకునిగా, హిందీ భాష ప్రోత్సాహకునిగా, యాదగిరి దేవస్థాన ధర్మకర్తగా, నిజాం రాష్ట్ర విద్యా సహాదారు బోర్డు సభ్యునిగా, ఇలా ఒక్కటేమిటి అడుగిడిన ప్రతి చోటా తనదయిన ముద్ర వేసి, ఆయన అందించిన బహుముఖ సేవలు చిరస్మరణీయ మైనవి. ఆయనే కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ (ఆగష్టు 25, 1893 - డిసెంబర్ 19, 1967). స్వాతంత్ర్య సమర యోధుడిగా, రచయితగా, విద్యావేత్తగా, ప్రభుత్వోద్యోగిగా హైదారాబాద్ మేయర్‌గా, ఆంధ్ర మహాసభ నిర్వాహకులుగా, ముదిరాజ్ మహాసభ నిర్మాతగా, బహుజన వైతాళికులుగా, పరిపాలనా దక్షులుగా ప్రజల మన్నన లందుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి కృష్ణస్వామి. తెలంగాణ ఖ్యాతిని ముఖ్యంగా హైదరాబాద్ ఉన్నతిని, ప్రాము ఖ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కృష్ణస్వామి ముదిరాజ్ హైదరాబాద్‌లో సామాజిక, రాజకీయ ఉద్యమాలకు ఒకనాడు కేంద్ర బిందువుగా ఉన్నారు. దేశ 'స్వాతంత్ర్యోద్యమ చరిత్ర' రాసే ప్యానెల్‌లో కృష్ణస్వామి కూడా సభ్యుడిగా ఉన్నారు. 25 ఏళ్ళకు పైగా కౌన్సిలర్‌గా, మేయర్‌గా హైదరాబాద్ రాజకీయాలలో రాణించారు.1955లో డిప్యుటి మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ హెూదాలో అనేక కమిటీకు సహాదారుగా పని చేశారు. 1957లో మేయర్‌గా ఎన్నికై, స్వాతంత్ర్యానంతర హైద్రాబాద్‌కు మొదటి మేయర్ గా పని చేశారు. 1957లో హైదరాబాద్ నాలుగో మేయర్‌గా ఎన్నికైన తర్వాత రాబోయే 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నగరాభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేసిన దీర్ఘ దృష్టి ఆయనది.1950లో కొత్తగా హై దరాబాద్ మున్సిపల్ చట్టాన్ని రూపొందించడంలో కృష్ణస్వామి కీలక పాత్ర పోషించారు. 1957లో ఉస్మానియా యూనివర్సిటీ సెనేట్ సభ్యుడిగా కూడా ఆయన పనిచేశారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొంది, స్వయంగా 'చంద్రకాంత ప్రెస్'ను నెలకొల్పి, 'దక్కన్ స్టార్' అనే ఆంగ్ల వార పత్రికను స్థాపిం చడమే గాకుండా సమర్థ స్వీయ సంపాదకత్వంలలో నడిపించారు. కొద్ది కాంలోనే దక్షిణ భారత ప్రెస్ లల్లో ప్రముఖ ప్రెస్‌గా పేరు సంపా దించింది. అయన 'సంపాద కత్వంలో వెలువడిన 'దక్కన్ స్టార్', ఆర్య సమాజ్ పత్రిక 'మసావత్', 'న్యూ ఎరా' పత్రికు కూడా చంద్ర కాంత ప్రెస్‌లోనే ముద్రించే బాధ్యత తీసుకున్నారు. 1939లో 'మసా వత్' అనే ఉర్దూ వార పత్రికకు కూడా సంపాదకులుగా ఉన్నారు.హైద్రాబాద్‌లో మత సామరస్యం కాపాడడానికి ఆయన చేసిన కృషికి, నాటి ముస్లిం నేతలు కృష్ణ స్వామిని 'ఎంబడిమెంట్ ఆఫ్ సెక్యురిజం' అని కొనియాడే వారు. కె.కృష్ణస్వామి, ఆర్.కేశమ్ సంయుక్త కృషితో 30.9.1922న 'ముదిరాజ్ (ముక్తరాజ) మహా సంఘము, దక్షిణ హైద్రాబాద్' అనే పేరుతో ముదిరాజ్ సంఘం స్థాపించ బడగా, 1941లో తుల్జా భవన్‌లో జరిగిన ముదిరాజ్ మహా సమ్మేళనంలో కె.కృష్ణస్వామి ముది రాజ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకో బడ్డారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

## గెలిచిన ప్రజాప్రతినిధులకు మాజీ ఎమ్మెల్యే చందర్ అభినందనలు

**అగ్నిధార న్యూస్,( పెద్దపల్లి జిల్లా:** గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి, మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధు లతో పాటు గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామాల్లో గులాబీ జెండా ఎగరడానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులకు అభినందనలు తెలియజేశారు. రామగుండం, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో జరిగిన మొదటి, రెండవ, మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు. గెలిచిన ప్రజాప్రతినిధులు తమ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ, ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లను త్వరలోనే పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా సత్కరిస్తామని కోరుకంటి చందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ధర్మపురి నియోజకవర్గం ఇంచార్జి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి నియోజకవర్గం ఇంచార్జి దాసరి మనోహర్ రెడ్డి, మంథని నియోజకవర్గం ఇంచార్జి పుట్ట మధు లతో పాటు గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రామాల్లో గులాబీ జెండా ఎగరడానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులకు అభినందనలు తెలియజేశారు.



## యాదవ సంఘం ఆధ్వర్యంలో వివాహ వేడుకలు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని 8** ఇంక్లైన్ కాలనీ 8వకాలనీ యాదవ సంఘం ఆధ్వర్యంలో రామగుండం నగర యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల సుజాత రాజేశ్ యాదవ్ పెళ్లిరోజు సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించినారు. యాదవ సంఘం నాయకులు రేషవేణి కేశవులు యాదవ్, మారం మల్లేష్ యాదవ్, కట్ల సత్యం యాదవ్, యాదవ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమనవేణి కుమార్ యాదవ్, బక్క తట్ల చంద్రశేఖర్ యాదవ్, జెగ్గు యాదవ్, తొట్ల లింగయ్య యాదవ్, కుటుంబ సభ్యులు జితేంద్ర యాదవ్ సహస్ర యాదవ్ కాలనీ వాసులు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అందజేత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సర్పంచ్ గూళ్ళ సుధాకర్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూళ్ళ సుధాకర్, మాజీ సర్పంచ్ రామస్వామి, యాదయ్య, పరంజ్యోతి, శీను, శేఖర్, సత్యనారాయణ, సుల్తాన్, లక్ష్మీనారాయణ, మాధవులు, రవి, నెహ్రూ బాబు శ్రీను, కుమార్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం రావాలంటే బీసీలు ఐక్యంగా ఉండాలి

**అగ్నిధార, డిసెంబర్ 18** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికల్లో బీసీలు తమ సత్తాను బలంగా చాటారని, అనేక గ్రామాల్లో సర్పంచులుగా గెలుపొంది ఘన విజయాన్ని సొంతం చేసుకున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బీసీలు చూపిన ఈ స్ఫూర్తి, ఐక్యతను రాజకీయ అధికార సాధన వైపు మళ్లించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు సామాజిక న్యాయం సక్రమంగా జరగాలంటే 42 శాతం రిజర్వేషన్లు తప్పనిసరని, హైకోర్టు, సుప్రీంకోర్టు పరిమితుల కారణంగా ప్రస్తుతం తగ్గిన రిజర్వేషన్లను పునరుద్ధరించేందుకు బీసీలంతా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఒకే తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఏకకాలంలో గట్టి ఒత్తిడి పెంచేలా ఐక్యమత్యంతో పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.??స్థానిక సంస్థల్లో సత్తా చాటినట్లే రాబోయే అన్ని ఎన్నికల్లోనూ బీసీలు రాజకీయంగా మరింత చైతన్యమై రాణించాలని ఆయన కోరారు. తమ హక్కులు, రాజ్యాధికారాన్ని సాధించుకునే వరకు నిర్విరామంగా పోరాటం చేయాలని, అప్పుడే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీలకు కందుల సదాశివ్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆది వరాహ స్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ సహాయ కమిషనర్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ దేవాలయమైన స్వయంభు శ్రీ ఆదివరాహ స్వామిని గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట ఆలయ ఈవో కాంతారెడ్డి, ఇతర ఈవోలు మారుతీ రావు, రాజ్ కుమార్, ఆలయ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన కటికం ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ యువ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, పరమేష్, ఆంజనేయులు, వసీం,అంజి, నిరంజన్, సాయికృష్ణ, సంతోష్, హరీష్ తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన భూషమోని లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు ద్వారా విషయం తెలుసుకున్న తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిల్కం ఆంజనేయులు బయ్యి ఇస్తరి. మాదిగాట్ల యాదయ్య, వార్డు సభ్యులు భూషమోని చంద్రమౌళి బయ్యి గౌరయ్యా .బయ్యి రవికుమార్ .తుడుం భాస్కర్ .మాదిగాట్ల నెహ్రూ బాబు .మాదిగాట్ల రామస్వామి. తవిటి నిరంజన్. భూషమోని నిరంజన్. కొత్తూరు చెన్నయ్య. బయ్యి రామస్వామి. గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలసాని నిర్మలను సన్మానించిన బిజెపి నాయకులు

## చిరు వ్యాపారులకు ఆదర్శం బాలసాని నిర్మల

అగ్నిధారన్యూస్ గోదావరిఖని/ 8 ఇంక్లైన్ కాలనీ 8వ కాలనీ అల్లూర్ ప్రాంతానికి చెందిన చిరు వ్యాపారి బాలసాని నిర్మల కు జనవరి 26 న న్యూ ఢిల్లీ లో జరగబోయే గణతంత్ర వేడుకలో పాల్గొనడానికి కేంద్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బాలసాని శ్రీమతి నిర్మలని ఘనంగా సత్కరించటం జరిగింది. పీఎం స్వనిది పథకం ద్వారా రుణాలను పొంది సకాలంలో రుణాలను చెల్లించినందుకు గాను పెద్దపల్లి జిల్లా 8వ కాలనీ అల్లూరు కి చెందిన చిరు వ్యాపారి నిర్మలకి కేంద్ర ప్రభుత్వం తరపున పిలుపురావడం జరిగిందన్నారు. రుణాలను సక్రమంగా చెల్లించిన బాలసాని నిర్మలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ రుణాలను చిరు వ్యాపారస్థులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు మూకిరి రాజు,పోట్ల వెంకటి,లింగం నాయక్ గంధం శంకర్,ఐలవేని అనిల్ కుమార్,వెంకటేశ్వర్లు, ప్రవీణ్, మెప్మా సభ్యులు రమాదేవి ,నర్మద,అరెల్లి స్వరూప, రజిత,లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకులని సన్మానించిన గోలి శ్రీనివాసరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ గ్రామపంచాయతీ నూతన వార్డు సభ్యుడుగా జంగిలి సునీత ఆనంద్ ఎన్నిక కావడం జరిగింది . ఈసందర్భంగా హైదరాబాద్ లోని పుడ్ కమిషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్ నీ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్. మాజీ మార్కెట్ డైరెక్టర్ సురమళ్ళ సుభాష్. మాజీ వార్డ్ మెంబర్ యాదగిరి. జంగిలి రవికుమార్. జంగిలి శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందికి అభినందనలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కోయ శ్రీ హర్షని గురువారం మర్యాదపూర్వకముగా కలవటం జరిగినది. జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందర్భంగా, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎన్నికల సమయంలో సిబ్బంది అందరూ చూపిన అంకితభావం, కష్టపడి చేసిన సేవలు కలిసికట్టుగా విధులు నిర్వహించిన తీరు పట్ల ప్రశంసలు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించినందువల్లనే ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా పూర్తి అయిందని ఈ సందర్భంగా వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , డివిజనల్ పంచాయతీ అధికారి పెద్దపల్లి దేవకీదేవి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# యూరియాను యాప్‌లో బుక్ చేసుకోవాలి: ఏఓ నరేందర్

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :**రైతులు యూరియాను ఇకపై యాప్ ద్వారానే బుక్ చేసుకోవాలని మహమ్మదాబాద్ మండల వ్యవసాయ అధికారి నరేందర్ సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా యాప్ బుకింగ్ విధానంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి పాల్గొని, వ్యవసాయ అధికారులు, ఎరువుల డీలర్లకు యాప్ వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈనెల 20 నుంచి యూరియా యాప్ బుకింగ్ విధానం అమల్లోకి వస్తుందని అధికారులు తెలిపారు. యాప్ ద్వారా బుకింగ్ చేయడం వల్ల ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు, రైతులకు అవసరమైన యూరియా సమయానికి అందుతుందని పేర్కొన్నారు. నకిలీ ఎరువుల సమస్యను నివారించడంతో పాటు, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట పడుతుందని వివరించారు. రైతులు తమ ఆధార్, భూ వివరాలతో యాప్‌లో నమోదు చేసుకొని యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని, అధికారులు, డీలర్లు రైతులకు పూర్తి సహకారం అందించాలని ఏఓ నరేందర్ కోరారు.



## ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

అవకాశాన్ని మాడుగుల పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మాడుగుల పట్టణ కేంద్రంలోనీ శ్రీ వాసవి ఫంక్షన్ హాల్ లో కల్వకుర్తి నియోజకవర్గ పేద ప్రజల కొరకై ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో. ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల డిసెంబర్ 21 ఆదివారం నుండి 29 సోమవారం వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించ బడుతోంది. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు ఉచితంగా కంటి శుక్లాల క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయబడును కావున ఆధార్ కార్డు జిరాక్స్ తప్పని సరి అని మాడుగుల మండల కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉచిత కంటి వైద్య శిభిరం సేవలను మండల ప్రజలతో పాటు,పరిసర ప్రాంతాల ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోగలరని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో బత్తుల చిన్న రాములు గుండె పోటుతో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ డోకురి సునీత ప్రభాకర్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి సి. నర్సమ్మ, వార్డు సభ్యులు నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జంగారెడ్డి పల్లి గ్రామ నూతన పాలక వర్గానికి అభినందన

**గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తా**
**మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన పసుల మల్లేష్ 300 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణా రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ నీ ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతర ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి వలన బీఆర్ఎస్ పార్టీ నీ బరీ మెజార్టీ తో గెలిపించడం జరిగింది అని దీంతో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అన్నారు. గ్రామానికి సహాయ సహకారం అందిస్తానని ఆయన అన్నారు. పాలక వర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, సర్పంచ్ మల్లేష్, ఉప సర్పంచ్ మంజుల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు తిరుమణి శేఖర్ గౌడ్, రజిత రమేష్, పావని కృష్ణ, లక్ష్మి కృష్ణయ్య, మనోహర్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 40 ఓట్లు ఉన్న ఓసి అభ్యర్థి ఎలా గెలుస్తాడన్న క్యూన్యూస్‌కు షాక్

**బుసిరెడ్డిపల్లి ప్రజల తీర్పుతో ప్రభాకర్ రెడ్డి ఘన విజయం**
**గంగవరం రామకృష్ణారెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**వనపర్తి జిల్లా పాన్గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయని టిడబ్ల్యూజేఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. మొత్తం 10 వార్డులు ఉన్న ఈ గ్రామంలో వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, సర్పంచ్ పదవికి మాత్రం పోటీ నెలకొందని తెలిపారు. ఓసీ అభ్యర్థికి కేవలం 40 ఓట్లు మాత్రమే ఉన్నాయని, ఆయన ఎలా గెలుస్తాడని కొందరు క్యూన్యూస్ ప్రచారం చేశారని చెప్పారు. పోటీలో ఉన్న బీసీ అభ్యర్థి మీడియాలో మాట్లాడుతూ తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేసిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని గుర్తుచేశారు. అయితే గ్రామ ప్రజలు ఇచ్చిన ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు అన్ని అంచనాలను తలకిందులు చేసిందన్నారు. తలకంటి ప్రభాకర్ రెడ్డిని గ్రామ ప్రజలు కోర్టులో నిలబెట్టి 740 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించారని తెలిపారు. ఈ విజయం ఆయనకు గ్రామంపై ఉన్న ప్రేమ, గ్రామ ప్రజలతో ఉన్న బలమైన అనుబంధానికి నిదర్శనమని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ఎంతో ఆత్మీయంగా ఆదరించి ఆయనకు విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. ఈ సందర్భంగా పీఎన్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నారాయణరెడ్డి గురువారం సాయంత్రం ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారని తెలిపారు. బుసిరెడ్డిపల్లి ఎన్నికల ఫలితం ప్రజాస్వామ్యానికి బలమైన సందేశమని, గ్రామ రాజకీయాల్లో ఇది చరిత్రాత్మక తీర్పుగా నిలుస్తుందని గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు.

## రహదారుల దుస్థితిపై మాజీ కార్పొరేటర్ ఆందోళన

**మార్కండేయ కాలనీ, పలు డివిజన్లలో రోడ్ల పరిస్థితిపై విమర్శలు**



**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని మార్కండేయ కాలనీతో పాటు 25వ, 26వ డివిజన్లలో ప్రధాన రహదారుల పరిస్థితి అధ్వానంగా మారిందని మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మార్కండేయ కాలనీ ప్రధాన రహదారి, కృష్ణుని టెంపుల్ రహదారి వంటి కీలక మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆమె తెలిపారు. నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పాలకులు పేర్కొంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు భిన్నంగా ఉన్నాయని సుమలత రాజు అన్నారు. రహదారుల దుస్థితి కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. గత పాలకవర్గం హయాంలో టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద రెండు విడతలుగా దాదాపు 100 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని ఆమె గుర్తు చేశారు. అయితే, మంజూరైన నిధులు పూర్తిస్థాయిలో వినియోగం కాలేదని, ఈ అంశంపై స్పష్టత అవసరమని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో అవసరం లేని చోట్ల సీసీ రోడ్లను తొలగించి మళ్లీ పనులు చేపట్టడం ద్వారా ప్రజాధనం వృథా అవుతోందనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు. వాస్తవంగా అవసరం ఉన్న ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. మార్కండేయ కాలనీ ప్రధాన రహదారి పరిస్థితి ప్రస్తుతం నగర మౌలిక వసతుల స్థితిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్న ఆమె, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ఎక్కువగా గతంలో మంజూరైన నిధులు, స్టాంప్ డ్యూటీ ద్వారా వచ్చిన ఆదాయంతోనే కొనసాగుతోందని ఆమె తెలిపారు. నగరానికి కొత్తగా వచ్చిన నిధులపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందాల్సిన అవసరం ఉందని అన్నారు. రామగుండం ప్రజలు మాటలకన్నా పనుల్లో కనిపించే అభివృద్ధిని ఆశిస్తున్నారని, నగరంలో మౌలిక వసతుల మెరుగుదలపై ప్రభుత్వం, నగర పాలక సంస్థలు సమగ్రంగా దృష్టి పెట్టాలని మాజీ కార్పొరేటర్ సుమలత రాజు సూచించారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలు

**పోలీస్ బందోబస్తు విజయవంతం**
**అధికారులను అభినందించిన కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ముగిశాయని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. క్రమశిక్షణ, అప్రమత్తతతో చేపట్టిన సమర్థవంతమైన పోలీస్ బందోబస్తు వల్ల ఎన్నికలు విజయవంతంగా నిర్వహించగలిగామని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా సాగాయని కమిషనర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించారని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డీసీపీ భూక్యా రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌ల సారథ్యంలో, అదనపు డీసీపీ (అడ్మిన్) కే. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేందర్ గౌడ్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, జైపూర్ ఏసీపీ ఆర్. వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్‌ల ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించారని కమిషనర్ వివరించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం, ముందస్తు ప్రణాళికలు, కట్టుదిట్టమైన పర్యవేక్షణతో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా సాగిందని తెలిపారు. ఎన్నికలకు ముందు నుంచే పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రతి పోలింగ్ కేంద్రంలో భద్రతా ఏర్పాట్లు పక్కాగా అమలు చేసినట్లు వెల్లడించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా, చెక్‌పోస్టులు, పికెట్స్, పెట్రోలింగ్, ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం, రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్లను బైండోవర్ చేయడం వంటి చర్యలు శాంతిభద్రతల పరిరక్షణకు దోహదపడ్డాయని కమిషనర్ తెలిపారు. డీసీపీలు స్వయంగా గ్రామాలను సందర్శించి అభ్యర్థులు, ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించారని చెప్పారు. నామినేషన్ ప్రక్రియ నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి దశలో పోలీసులు అత్యంత అప్రమత్తతతో విధులు నిర్వహించారని పేర్కొన్నారు. చలిని కూడా లెక్కచేయకుండా విధి నిర్వహణలో పాల్గొని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించిన ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోలీస్ సేవలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయనే నమ్మకం మరింత బలపడుతోందని పేర్కొంటూ, ఇదే సేవాభావం, నిబద్ధతతో రాబోయే ఎన్నికలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతలో సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

# నాగారం ఉప సర్పంచ్ గా శ్రీనివాస్



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్ పూర్ మండలం నాగారం ఉపసర్పంచ్ గా వోడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గురువారం నాగారం గ్రామంలోని గ్రామపంచాయతీ లో ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో రిటర్నింగ్ ఆఫీసర్ సాదినేని ప్రియాంక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సర్పంచ్ పోనగంటి కుమార్ వార్డు సభ్యులు గడ్డి సతీష్ ఇటవేన శైలజ పోగుల లక్ష్మణ్ చిగురు రవి సాగి యుగంధర్ రావు బొంకూరి సురేష్ చిప్పకుర్తి కొమరమ్మ బత్తిని నాగమణి హాజర య్యారు. వడ్నాల శ్రీనివాస్ ఉప సర్పంచ్ గా బొంకూరి సురేష్ ప్రతిపాదించగా తాగి యుగంధర్ రావు బలపరిచారు. ఓకే ఓకే నామినేషన్ దాఖలు కావడంతో వొడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటైనింగ్ అధికారి సాదినేని ప్రియాంక తెలిపారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా అల్లి రామ్మోహన్ వ్యవహ రించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

## బుసిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డికి ఘన సన్మానం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**పాన్గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన తలకంటి ప్రభాకర్ రెడ్డిని పీఎన్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో హెూరాహెూరీగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా ప్రభాకర్ రెడ్డిని ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగవరం రామకృష్ణారెడ్డి, హరీష్ రెడ్డి, భాస్కర్, సుదమని తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ట్రస్మా సన్మానం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** తెలంగాణ గ్రామపంచాయతీ ఎన్నికల్లో మణిగిల్ల గ్రామం నుంచి పలుస శ్రీనివాస్ గౌడ్, అన్నారం గ్రామం నుంచి ఎండి వహీద్ ఘన విజయం సాధించిన సందర్భంగా ట్రస్మా వనపర్తి ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల నమ్మకంతో ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో విద్య, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో సర్పంచుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సభ్యులు పాల్గొని, విజేతలను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి తమవంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ట్రస్మా అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

## సర్పంచు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

**అభివృద్ధికి బీఆర్ఎస్‌నే బ్రాండ్ అంబాసిడర్‌గా నమ్మిన ప్రజలు**
**సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మూడవ విడత సర్పంచు ఎన్నికల్లో విజయం సాధించిన 12 మంది సర్పంచులను, మల్దకల్ మండలం నాగర్‌దొడ్డి సర్పంచు నాగర్‌దొడ్డి వెంకటేశ్వరమ్మ సత్తెన్నలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్పంచు ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులా నిలిచాయని అన్నారు. అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీనే బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రజలు నమ్ముతున్నారనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల్లో వీరోచితంగా పోరాడి అధికార పార్టీకి ధీటుగా సమాధానం చెప్పిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము పటేల్, జనార్ధన్ రెడ్డి, జార్జ్, కిరణ్, యేసుపు, మోహన్ గౌడ్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవ వేడుకలు కొనసాగించాలి

**డిసెంబర్ 23 వేడుకలు నిలిపివేయొద్దని యాజమాన్యానికి ఏఐటియుసి డిమాండ్**

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను నిలిపివేయకుండా కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 23ను సింగరేణి దినోత్సవంగా జరుపుకోవడం సంస్థలో ఆనవాయితీగా కొనసాగుతోందని, గత సంవత్సరం వరకు అన్ని ఏరియాల స్థాయిలోనూ, కొత్తగూడెంలోని కంపెనీ ప్రధాన కార్యాలయంలోనూ యాజమాన్యం ఘనంగా వేడుకలు నిర్వహించిందని గుర్తు చేశారు. ఈ దినోత్సవ వేడుకలు ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందించడంలో, గర్వం ఐక్యతను బలోపేతం చేయడంలో, శ్రామిక శక్తి మధ్య అనుబంధాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. ఇటీవల సింగరేణి దినోత్సవ వేడుకలు నిలిపివేయబడినట్లు గుర్తింపు సంఘం దృష్టికి వచ్చిందని, ఇది ఉద్యోగుల్లో నిరాశ, నిరుత్సాహాన్ని కలిగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి సందర్భాలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా, ఉద్యోగుల ప్రేరణకు, సంస్థ వృద్ధి వారసత్వాలకు శ్రామిక వర్గం అందిస్తున్న సమిష్టి సహకారాన్ని గుర్తించేందుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవాన్ని పునరుద్ధరించి, గతంలో చేసినట్లుగానే అన్ని ప్రాంతాల్లోనూ, కంపెనీ స్థాయిలోనూ కొనసాగించాలని కోరుతూ గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ యాజమాన్యానికి లేఖ రాసినట్లు రంగు శ్రీను తెలిపారు. కావున యాజమాన్యం వెంటనే స్పందించి, గతం మాదిరిగానే అన్ని ఏరియాల్లో సింగరేణి డే వేడుకలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# గాలిపల్లిలో అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



**రాజన్న సిరిసిల్ల :** అయ్యప్ప స్వామి నామస్మరణతో సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం అంగరంగ వైభవంగా , కన్నుల పండుగగా అయ్యప్ప నామస్మరణతో పడిపూజ మార్మోగింది. శ్రీ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులతో "పడిపూజ మహోత్సవాన్ని" రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి,నేతృత్వంలో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. పడిపూజ కోసం గాలిపల్లి "సామ అంతవ్వ – నర్సింహ్మారెడ్డి " ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి పూలతో వైభవంగా అలంకరించారు గాలిపల్లి పురవీధుల్లో , వివిధ పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు వాస్తు పూజ, గణపతి, సుబ్రహ్మణ్య తదితర దేవత షోడశోపచార పూజ, అయ్యప్ప స్వామి ప్రాణప్రతిష్ట, పడి పూజ, అయ్యప్పస్వామికి అభిషేకం, మంత్రపుష్పం తదితర క్రతువులతో పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పడిపూజ మహోత్సవ వేడుకలను తిలకించడానికి అశేష సంఖ్య లో భక్తులు తరలివచ్చారు పడిపూజ సందర్భంగా అయ్యప్ప స్వాములకు, భక్తుల కోసం బిక్షప్రసదనీ ఏర్పాటు చేశారు గురు స్వామిలు మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి" ఆశీస్సుల తో గాలిపల్లి గ్రామ ప్రజలు హిందూ ధర్మా పరిరక్షణ కోసం పాటుపడే భక్తులు దొరకడం మన అదృష్టం. భక్తుల కోసం ఇంత అద్భుతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ అయ్యప్ప స్వామి భక్తులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు అయ్యప్ప స్వామి పడిపూజ ప్రియ భక్తబంధువులారా ఈరోజు పవిత్రమైన అయ్యప్ప స్వామి పడిపూజ సందర్భంగా పడిపూజ ను తిలకించిన భక్త మహాశయులకు ధన్యవాదాలు తెలిపారు.మన భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ అపారం సంస్కారం, సేవ, పరస్పర గౌరవం, ప్రేమ ఇవన్నీ మన కుటుంబాన్ని నిలబెట్టే వేర్లు. ఈ విలువలన్నింటినీ కాపాడుతూ మన సనాతన ధర్మం వేల ఏళ్లుగా నడిచిపోతోంది. ప్రపంచం మారినా, యుగాలు మారినా, మన కుటుంబ వ్యవస్థ మాత్రం ధర్మాధారంగా వెలుగుతూ వస్తోందన్నారు. అయ్యప్ప స్వామి భక్తి కూడా అంతే పవిత్రం అన్నారు.ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు 41 రోజుల దీక్షలోకి ప్రవేశిస్తారు. ఈ మాలధారణ అంటే కేవలం ఆచారం కాదు ఇది మనస్సును శుద్ధి చేసే సాధన,శరీరాన్ని నియంత్రించే నియమం,ఆత్మను ఉన్నత స్థితికి చేర్చే మార్గం.ఈ 41 రోజులు భక్తులు పాటించే అహింస, సత్యం, సాధన ఇవన్నీ మన సనాతన ధర్మం నేర్పిన విలువలే.ఒకరి మీద ఒకరు గౌరవం, సమానత్వం, అన్నదమ్ముల బంధం ఇవే అయ్యప్ప స్వామి భక్తి అని తెలిపారు.అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజం లో ఐక్యత,కుటుంబాల్లో ఆనందం,ప్రతి ఇంట్లో ఆరోగ్యం, సంపద, శాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు స్వామియే శరణం అయ్యప్ప ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి రాజు గురుస్వామి, శ్రీనివాస్ గురుస్వామి, రఘు గురుస్వామి, గోపాల్ గురుస్వామి, గాలిపల్లి గ్రామ అయ్యప్ప దీక్ష స్వాములు. రమణారెడ్డి గురుస్వామి, ఎల్లారెడ్డి కన్నెస్వామి, అనందరెడ్డి కన్నెస్వామి, అజయ్ కన్నెస్వామి, శ్రీనివాస్ స్వామి, పర్శరాం కన్నె స్వామి, మధుకర్ స్వామి, ధనుంజయ్ స్వామి, శ్రీకాంత్ రెడ్డి స్వామి, తోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన అయ్యప్ప స్వాముల తో అంగరంగ వైభవంగా కొనసాగిన మహ పడిపూజ లో పాల్గొన్నారు

# బిజెపి పార్టీ ఆఫీసును ముట్టడిచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.




**వనపర్తి :** నేషనల్ హెరాల్డ్ పత్రిక పేరుమీద అక్రమంగా సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద పెట్టిన కేసులు ఢిల్లీ హైకోర్టు కొట్టేసిన సందర్భంగా.ఏఐసీసీ మరియు టీపీసీసీ పిలుపుమేరకు ప్రతి జిల్లా కేంద్రంలో ఉన్న బిజెపి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా ముగ్గురు అగ్ర నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పాల్గొని వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తా నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు వేలాదిక తరలివచ్చి ర్యాలీ లాగా కొత్తకోట రోడ్డు లో ఉన్న బిజెపి ఆఫీస్ దగ్గరికి తరలి రావడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఏర్పాటైన పత్రిక నేషనల్ ఫెరాల్డ్ పత్రిక అని స్వాతంత్రం తర్వాత ఇప్పుడు ఆ పత్రిక పేరు యంగ్ ఇండియా పెట్టారు ఏ లాంటి అవకతవకలు జరగకున్న గాంధీ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తారని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తారని బిజెపి ని మూడుసార్లు గెలిపిస్తే అమిత్ షా ఇతర బిజెపి నాయకులు మాత్రం మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ రాహుల్ గాంధీ ని టార్గెట్ చేస్తూ కుట్రలు చేస్తున్నారు దేశంలో వందేమాతరం గీతాన్ని తొలగించాలని చూస్తున్నారు మహాత్మా గాంధీ ఉన్న నోట్లను రద్దు చేయాలని చూస్తున్నారు ఇలాంటి కుట్రలు ఇప్పుడు దేశానికి అవసరమా 11 సంవత్సరాల అయ్యింది బిజెపి అధికారం చేపట్టి ముందు వాళ్ళు ఇచ్చిన హామిలను అమలు చేస్తే బాగుంటుందని బిజెపి నాయకులకు ఎమ్మెల్యే మెగా రెడ్డి పేర్కొన్నారు చిన్నారెడ్డిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బలిదానాలు జరుగుతుంటే తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని వారి కుటుంబాన్ని ,ప్రతిష్టపాలు చేస్తే తెలంగాణ ప్రజలు ఎవరు సహించరు అని అన్నారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ పత్రిక అదే విధంగా ఇప్పుడున్న యంగ్ ఇండియా పత్రిక అనేది నెహ్రూ సొంత ఆస్తి నుండి వారి సొంత నిధులు× సమకూర్చుకుని పెట్టిన పత్రిక అని ఎంతో సుసంపన్నమైన నెహ్రూ కుటుంబం ఈరోజు రాహుల్ గాంధీ సోనియా గాంధీ గాని సొంతంగా ఇల్లు కూడా లేదు అని అదేవిధంగా దేశం కోసం ఇందిరాగాంధీ దేశం కోసం ప్రాణత్యాగం చేశారుఅని అదేవిధంగా రాజీవ్ గాంధీ ని ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని అంత బాధలో కూడా దేశాన్ని బాగు చేయాలననే ఉద్దేశంతోనే సోనియా గాంధీ రాజకీయాలకు వచ్చారని అదేవిధంగా ప్రధానమంత్రిగా అవకాశాలు నా రాహుల్ గాంధీ దేశభాగ కోసం ఆర్థిక ని పునుడు మన్మోహన్ సింగ్ ని ప్రధానీ చేశారని చేశారు అదేవిధంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ గారి కుటుంబ ఆస్తి నేషనల్ హైరాల పత్రిక అని వారి ఆస్తులు ఎవ్వరికైనా దానం చేసుకోవడానికి వారికి హక్కు ఉందని మీరు ఇలాగే ప్రవర్తిస్తే మీ పుచ్చులు పగిలిపోతాయని ఈ దేశంలో ప్రతి ఒక్క యువకుడు కూడా సోనియా గాంధీ రాహుల్ గాంధీ కి అండగా ఉన్నారని× అదేవిధంగా యువకులు అందరినీ ఎగతాటిపైకి తీసుకువచ్చే దేశ బహు కోసం కష్టపడుతున్న నేత రాహుల్ గాంధీ నీ వారికి అండగా దేశం .ఉంటుందని ఈరోజు బిజెపి పార్టీ జై శ్రీ రామ్ అంటుందని కానీ ఆనాడు మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ.ఆధ్వర్యంలో రఘుపతి రాఘవ రాజారామ్ అని రామ జన్మభూమి రావాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుందని .తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ సర్పంచులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మత్స్యకార వికలాంగుల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన మొదటి జిల్లా

**కలెక్టర్ పమేలా సత్పతి**

**రాష్ట్ర ఎన్నికల సంఘం అభినందన**

**కరీంనగర్ :** మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తిచేసిన మొదటి జిల్లాగా కరీంనగర్ నిలిచింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల సంఘం పేర్కొంది.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొత్తం మూడు దశల్లో అన్ని జిల్లాల కంటే ముందుగా ఎన్నికల ప్రక్రియ ను పూర్తి చేసిన జిల్లాగా కరీంనగర్ నిలిచి నందుకు గాను జిల్లా కలెక్టర్ తో బాటు ఎన్నికల యంత్రాంగాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రశంసించింది.జిల్లాలో ఈనెల 11, 14, 17 తేదీల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరిగింది. 11న గంగాధర, చొప్పదండి, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు నిర్వహించిన పోలింగ్ 81.42 శాతం నమోదయింది. రెండో విడతలో ఈనెల 14న చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం, తిమ్మాపూర్, మానకొం డూర్ మండలాలకు పోలింగ్ నిర్వహించగా 86.58 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడతలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, వి సైదాపూర్ మండలాలకు పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగగా 86.42% పోలింగ్ నమోదయిందిఅధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, పోలింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందనలు తెలిపారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహ ణకు కృషి చేసిన సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లును, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ను కలెక్టర్ అభినందించారు.



## ఆయిల్ ఫామ్ సాగు పెంపు పైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష




**సిద్దిపేట :** జిల్లాలోని ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫ్రైడ్, మైక్రో ఇరిగేషన్ కంపెనీ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగు పెంపు పైన జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు జిల్లాలో ఇప్పటివరకు 13576 ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ జరిగినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో ఈ సంవత్సరం 6500 ఎకరాల లక్ష్యానికి గాను 2998 ఎకరాల శాంక్షన్ 1536 ఎకరాలు మాత్రమే ప్లాంటేషన్ పూర్తి చేశారని ఆశించిన స్థాయిలో ఆయిల్ ఫామ్ సాగు లేదని అసహనం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ పూర్తి అయినందున రైతులు రబీ సీజన్ కి సన్నద్ధం అయ్యేలోపు జిల్లాలోని ప్రతి ఒక్క రైతుని కలిసి ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు.ఈ వారం మొత్తం స్పెషల్ డ్రైవ్ గా తీసుకుని ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించి మీకు ఇచ్చిన టార్గెట్ తప్పనిసరిగా చేరుకోవాలని ప్రతి రోజు పని తీరును పర్యవేక్షణ చెయ్యాలని డిఎచ్ఓ సువర్ణ నీ ఆదేశించారు. గ్రామాల్లో సమావేశాలలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ ఆదాయం పొందుతున్న రైతులతో వారికి ప్రోత్సాహం సక్సెస్ స్టోరీలు మరియు ఆయా జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రాలను చూసేందుకు చర్యలు తీసుకోవాలి.అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చిన రైతులు త్వరగా ఫిట్టింగ్ ప్లాంటింగ్ చెయ్యాలని తెలిపారు. అలాగే డ్రిప్ డిడి సైతం కట్టించి డ్రిప్ పెట్టించాలని తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం అని రెండు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు అని మూడవ సంవత్సరం నుండి ఆయిల్ ఫామ్ గెలలు వస్తాయని నాలుగో సంవత్సరం నుండి పంట వస్తుందని రైతులకు ఒక నమ్మకం కలిగించేలా ప్రతి ఒక్క అధికారి పని చెయ్యాలని ఆదేశించారు.ఆయిల్ ఫామ్ కర్మాగారం మన జిల్లాలోని ఉన్నందున ఎక్కువ మొత్తంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ చేయించాలని విధుల్లో నిర్లక్ష్య భవిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## ట్రినిటీ కళాశాలలో ఎన్ సి సి యూనిఫాం పంపిణీ




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి లోని ట్రినిటీ డిగ్రీ పీజీ కళాశాలలో నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్సీసీ) ఆధ్వర్యంలో నూతనంగా చేరిన వారికి యూనిఫాం అవసరమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి భావాలను పెంపొందించే దిశగా ప్రత్యేకంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రినిటీ విద్యాసంస్థలు వ్యవస్థాపకులు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హాజరై, నూతన ఎన్సీసీ క్యాడెట్లకు యూనిఫాం ఉపకరణాలను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అలాగే భారత సైన్యంలో లభించే వివిధ ఉద్యోగ అవకాశాలు, ఎన్సీసీ సర్టిఫికెట్ల ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ సేవే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నీతా రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ ఎం.రామ్చందర్ ,ఎన్సీసీ ఇన్స్ట్రక్టర్ వి. సతీష్ ,కళాశాల అధ్యాపకులు, ఎన్సీసీ క్యాడెట్లు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్నరు ప్రజలు

ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంచాయతీలు నిర్వీర్యం

ప్రభుత్వం పతనం అంచులో ఉంది

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** సకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థతకే నిదర్శనమని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. పంచాయతీ ఎన్నికలను ప్రభుత్వం ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయని అన్నారు. ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని, కానీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసహనం, అసంతృప్తితో ఓటు ద్వారా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా, కేసీఆర్ బొమ్మ, స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని తెలిపారు. ఇది ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమవుతోందని, అందుకే బీఆర్ఎస్ విజయ దుందుభి మోగించిందని వ్యాఖ్యానించారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలు, దౌర్జన్యాలు, ప్రలోభాలు, మాయమాటలకు పాల్పడినా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని చెప్పారు. "బీఆర్ఎస్ ఎక్కడుంది, పార్టీని బొంద పెట్టినం" అన్నవాళ్లకు ఈ విజయం చెంపపెట్టులాంటిదని ఘాటుగా విమర్శించారు. ఈ విజయం ముఖ్యమంత్రి రేవంత్ అహంకారానికి గుణపాఠమని పేర్కొంటూ, ఇంతటి విజయాన్ని అందించిన ప్రజలకు, కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు.

## గులాబీ జెండాను గుండెలకు హత్తుకున్న ప్రజలు.

**వనపర్తి :** సకాలములో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేకపోవడం ప్రభుత్వ అసమర్థత అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడం వల్ల గ్రామ పంచాయతీలు నిర్వీర్యం అయినాయని ప్రభుత్వ పనితీరు బాగుంటే ప్రజలు బ్రహ్మరథం పడతారని కానీ ప్రజలు ప్రభుత్వం పట్ల తీవ్ర అసహనం,అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఓటు ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని నిరంజన్ రెడ్డి విమర్శించారు. పార్టీపరంగా జరిగిన ఎన్నికలు కాకున్నా గులాబీ జెండా,కె.సి.ఆర్ బొమ్మ,స్థానిక నాయకులు కనిపిస్తే చాలు ప్రజలు గుండెలకు హత్తుకున్నారని దీన్ని బట్టి ప్రభుత్వంపై ప్రజలలో ఉన్న అసంతృప్తి ప్రస్పుటం అయిందని స్పష్టం చేశారు. బి.ఆర్.ఎస్ అభ్యర్థులకు ప్రజలు ఇచ్చిన మద్దతు చూస్తుంటే ఈ ప్రభుత్వం పతనం అంచులో ఉందని అర్థమౌతుందని అందుకే బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగించింది అని అన్నారు. అధికార పార్టీ ఎన్ని అరాచకాలకు, దౌర్జన్యాలకు,ప్రలోభాలకు, మాయమాటలకు పాల్పడిన ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని బి.ఆర్.ఎస్ ఎక్కడుంది పార్టీని బొంద పెట్టినం అన్నవాళ్ళకు ఈ విజయం చెంపపెట్టులాంటుందని ఘాటుగా విమర్శించారు. ఈ విజయం రేవంత్ అహంకారానికి గుణపాఠం అని ఇంతటి విజయాన్ని ఇచ్చిన ప్రజలకు కృషి చేసిన నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు,ధన్యవాదాలు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

## ఎలక్ట్రిగో నుంచి ఈ బస్ లీజింగ్ సేవలు

**హైదరాబాద్ :** ఎలక్ట్రిగో సంస్థ ప్రైవేట్ బస్సు ఆపరేటర్ల కోసం ఎలక్ట్రిక్ బస్సు లీజింగ్ సేవలను ప్రారంభించింది. ఇందులో భాగంగా గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థతో 50 ఈ?బస్సుల పంపిణీ కోసం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా మొదటి విడతగా పది ఎలక్ట్రిక్ బస్సులను హైదరాబాద్ లో అందజేసింది. గ్రీన్ ఎనర్జీ మొబిలిటీ సొల్యూషన్స్ సంస్థ ఈ?బస్సులు, ట్రక్కుల కోసం జియల్ మొబిలిటీ అనే ప్లాట్ ఫామ్ ను కూడా ప్రారంభించింది. బస్సుల చార్జింగ్ మౌలిక సదుపాయాలు, నిర్వహణ బాధ్యతలను కూడా చూసుకుంటుంది. 2027 నాటికి 200 ఈ-బస్సులు 150 ఈ-ట్రక్కులను ప్రవేశపెట్టాలన్నది ఈ సంస్థల లక్ష్యం.

## డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్


**పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్**

**సిద్దిపేట :** డిసెంబర్ 21న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ అన్నారు. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ను లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దు.

# ‘శంబాల’ చిత్రీకరణలో గాయపడ్డ హీరో ఆది



టాలీవుడ్ నటుడు ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన చిత్రం ‘శంబాల’.. ‘ఏ మిస్టిక్ వరల్డ్’ అనేది ఉపశీర్షిక. యుగంధర్ ముని దర్శకత్వంలో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ నెల 25న ఈ చిత్రం విడుదల కానుంది. అయితే, ఈ మూవీ షూటింగ్‌లో కొన్ని సంఘటనలలో హీరో ఆది గాయపడ్డారని చిత్ర యూనిట్ పేర్కొంది. శంబాల మూవీని విజువల్ వండర్‌గా తీర్చిదిద్దే క్రమంలో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లతో మేకర్లు ఆడియెన్స్‌ని అబ్బుర పరుస్తున్నారు. హీరోలు సైతం ఎంతో కష్టపడి యాక్షన్ సీక్వెన్స్‌ల్ని చేస్తుంటారు. అయితే కొన్ని సార్లు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా అవాంఛనీయ ఘటనలు జరుగుతుంటాయి. ఇక ‘శంబాల’ చిత్రీకరణ సమయంలోనూ ఇలాంటి కొన్ని సంఘటనలు జరిగాయని టీం చెబుతోంది. ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్న సమయంలో హీరో ఆది తీవ్రంగా గాయపడ్డారట. రాత్రి పూట చేస్తున్న ఈ షూటింగ్‌లో చాలా మంది నటీనటులున్నారట. ఆ భారీ యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్న సమయంలోనే ఆదికి గాయాలు అయ్యాయి. అయితే గాయాలు అయినా కూడా షూటింగ్‌కి ఇబ్బంది కలగకుండా ప్రవర్తించారట. ఆ గాయాలతోనే అలా ఆ రాత్రి షూటింగ్ చేసి సినిమా పట్ల తనకున్న డెడికేషన్‌ను చూపించారని టీం ప్రశంసిస్తోంది. ‘శంబాల’ ఇప్పటికే ట్రేడ్ సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. రిలీజ్‌కు ముందే నిర్మాతలు టేబుల్ ప్రాఫిట్ మీదున్నారు. అన్ని రకాల బిజినెస్‌లు క్లోజ్ అయ్యాయి. హాట్ కేక్‌లా ఓటీటీ, శాటిలైట్ రైట్స్ అమ్ముడైన సంగతి తెలిసిందే. ఇక నైజాంలో మైత్రి, ఏపీ, సీడెడ్‌లో ఉషా పిక్చర్స్ వంటి భారీ సంస్థలు ఈ మూవీని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాయి.




# మహేష్-రాజమౌళి ‘గ్లోబల్ అడ్వెంచర్’.. ‘వారణాసి’ ఐమాక్స్ వెర్షన్ ట్రైలర్ విడుదల!

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డులు సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబుల క్రేజీ ప్రాజెక్ట్ నుంచి ఒక భారీ అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ‘వారణాసి టు ది వరల్డ్’ అనే పేరుతో తాజాగా ఐమాక్స్ ఫార్మాట్ ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ ట్రైలర్‌ను పూర్తిస్థాయిలో ఐమాక్స్ ఫార్మాట్ కోసం ప్రత్యేకంగా చిత్రీకరించారు. 1.43 యాస్పెక్ట్ రేషియోతో విడుదలైన ఈ ట్రైలర్ ప్రేక్షకలకి సరికొత్త విజువల్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తోంది. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా రాజమౌళి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక విలువలలో తీర్చిదిద్దుతున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఈ సినిమా కథ ఆధ్యాత్మిక నగరం వారణాసిలో ప్రారంభమై, ప్రపంచంలోని వివిధ దేశాల మీదుగా సాగే గ్లోబల్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. ‘గ్లోబ్ ట్రాటింగ్ అడ్వెంచర్’ జోనర్‌లో వస్తున్న ఈ సినిమాలో మహేష్ బాబు ఒక సాహసోపేతమైన ప్రయాణికుడిగా కనిపించనున్నారు.

# ప్రభాస్‌కి న్యూ ఇయర్ బ్రేక్ రద్దు..

## టైట్ షెడ్యూల్ ఫిక్స్ చేసిన సందీప్ వంగా!



దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా ‘స్పిరిట్’ షూటింగ్ షెడ్యూల్‌లో తాజాగా కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో నవంబర్ నెలలో వచ్చిన సమాచారం ప్రకారం, డిసెంబర్ చివరి వరకూ షూటింగ్ చేసి న్యూ ఇయర్‌కు బ్రేక్ ఇవ్వాలని వంగా భావించారు. అయితే ఇప్పుడు ఆ ప్లాన్ పూర్తిగా మారినట్టు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది.లేటెస్ట్ సమాచారం ప్రకారం, ‘స్పిరిట్’ను డిసెంబర్ 2027కి కాకుండా 2027 మధ్యలోనే రిలీజ్ చేయాలని సందీప్ రెడ్డి వంగా నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. అదే కారణంగా న్యూ ఇయర్ బ్రేక్‌ను రద్దు చేసి, షూటింగ్‌ను నిరంతరంగా కొనసాగించాలని టీమ్ డిసైడ్ అయ్యిందట. దీంతో న్యూ ఇయర్ సమయంలో కూడా ‘స్పిరిట్’ టీమ్ సెట్స్‌పైనే పని చేయనుంది. ఈ సినిమా షూటింగ్ నవంబర్ 27న హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రస్తుతం జరుగుతున్న తొలి షెడ్యూల్ జనవరి మొదటి వారం వరకూ కొనసాగనుంది అని సమాచారం. ఆ తర్వాత కేవలం కొద్ది రోజుల విరామం మాత్రమే తీసుకుని, వెంటనే తదుపరి షెడ్యూల్ మొదలుపెట్టే అవకాశముందని చిత్రబృందానికి దగ్గరగా ఉన్న వర్గాలు చెబుతున్నాయి.“ఈసారి న్యూ ఇయర్ బ్రేక్ లేదు” అనే స్పష్టమైన ఆదేశాలు వంగా టీమ్‌కు ఇచ్చినట్టుగా టాక్. ‘స్పిరిట్’ సందీప్ రెడ్డి వంగాకు చాలా స్పెషల్ ప్రాజెక్ట్. ముఖ్యంగా ఇది ప్రభాస్‌తో ఆయన చేస్తున్న తొలి సినిమా కావడం విశేషం. అలాగే, ఈ చిత్రంతోనే వంగా వివేక్ ఒబెరాయ్ కాంబినేషన్ కూడా మొదటిసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే క్లారిటీ ఇచ్చారు. యాక్షన్‌తో పాటు బలమైన డ్రామా ఈ చిత్రానికి ప్రధాన బలం అని సమాచారం. ఇక విలన్ పాత్రలో నటిస్తున్న వివేక్ ఒబెరాయ్ కోసం కూడా వంగా ఓ ప్రత్యేకమైన లుక్‌ను డిజైన్ చేసినట్టు టాక్. గతంలో ‘యానిమల్’ సినిమాలో బాబీ డియోల్‌ను పూర్తిగా కొత్తగా చూపించిన విధంగానే, ‘స్పిరిట్’లో కూడా వివేక్ ఒబెరాయ్‌ను ఊహించని అవతారంలో చూపించబోతున్నారని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఆయన పాత్ర సినిమా మొత్తానికి కీలకంగా ఉండడమే కాకుండా, ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉండనుందని సమాచారం. మొత్తానికి, ‘స్పిరిట్’ను అనుకున్నదానికంటే త్వరగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతోనే వంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రభాస్ అభిమానుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# వెంకటేష్ త్రివిక్రమ్ కాంబోలో ‘ఆదర్శ కుటుంబం’.. రిలీజ్ డేట్‌లో మార్పు?

విక్టరీ వెంకటేష్ ‘సంక్రాంతికి వస్తున్నాం’ లాంటి సూపర్ హిట్ తర్వాత అదే రేంజ్‌కు తగ్గట్టు తన నెక్స్ట్ సినిమాను ప్లాన్ చేశాడు. ప్రేక్షకులు ఎప్పటి నుంచో ఆశగా ఎదురు చూస్తున్న వెంకటేష్‌త్రివిక్రమ్ కాంబినేషన్‌లో కొత్త సినిమా తెరకెక్కుతోంది. హారిక హాసిని ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి ‘ఆదర్శ కుటుంబం’ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. వెంకటేష్ నటించిన ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ చిత్రాలకు త్రివిక్రమ్ రైటర్‌గా పనిచేసిన విషయం తెలిసిందే. ఆ కాంబోలో వచ్చిన సినిమాలు సూపర్ హిట్లుగా నిలవడంతో, ఇప్పుడు గురూజీ డైరెక్టర్‌గా వెంకీని తెరకెక్కించడంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవ్వగా, మొదటగా 2026 సమ్మర్ రిలీజ్‌గా ప్లాన్ చేశారు. అయితే తాజా సమాచారం ప్రకారం, సమ్మర్ కన్నా 2026 సెకండ్ హాఫ్‌లో వచ్చే దసరా ఫెస్టివల్ సీజన్‌కు రిలీజ్ చేయడం బెటర్ అనే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది. దసరా పండుగ టైమ్‌లో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండటంతో, ‘ఆదర్శ కుటుంబం’కు అది పర్ఫెక్ట్ స్లాట్ అని భావిస్తున్నారట. అందుకే రిలీజ్ ప్లానింగ్‌లో మార్పులు జరిగే ఛాన్స్ ఉందని సమాచారం. ఇక 2026 సెకండ్ హాఫ్‌లో ప్రభాస్ ‘ఫౌజీ’ సినిమా కూడా రిలీజ్ ప్లానింగ్‌లో ఉంది. జనవరిలో ‘రాజా సాబ్’తో ప్రభాస్ రాబోతుండటంతో, ‘ఫౌజీ’ని ఆగస్టు లేదా డిసెంబర్‌కు షిఫ్ట్ చేసే అవకాశం ఉందన్న చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో వెంకటేష్ సినిమా దసరాకు వస్తే బాక్సాఫీస్‌కు సేఫ్ ఆప్షన్‌గా మారుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమాలో వెంకటేష్ సరసన కెజిఎఫ్ భామ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ‘హిట్ 3’, ‘తెలుసు కదా’ వంటి సినిమాలతో ఇప్పటికే తెలుగులో మంచి పాపులారిటీ తెచ్చుకున్న శ్రీనిధికి, త్రివిక్రమ్ దర్శకత్వంలో నటించడం మరింత క్రేజ్ తీసుకొచ్చే అవకాశంగా మారింది. ‘ఆదర్శ కుటుంబం’ పూర్తయ్యాక వెంకటేష్ నెక్స్ట్ ఒక యువ హీరోతో సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు త్రివిక్రమ్ కూడా ఈ సినిమాను ‘సంక్రాంతికి వస్తున్నాం’ కంటే పెద్ద సూపర్ హిట్‌గా నిలపాలని గట్టిగా కృషి చేస్తున్నారని టాక్. ఇక గురూజీ ఈ ప్రాజెక్ట్ తర్వాత తాను ప్లాన్ చేస్తున్న మైథాలజీ సబ్జెక్ట్‌పై ఫోకస్ పెట్టాలని భావిస్తున్నప్పటికీ, ఎన్టీఆర్‌తో చేయాల్సిన మైథాలజీ మూవీ ఇంకా లేట్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఎన్టీఆర్ ప్రస్తుతం నీల్‌తో సినిమా పూర్తి చేయాల్సి ఉండగా, కొరటాల శివతో ‘దేవర 2’పై కూడా స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ఎన్టీఆర్ ప్రాజెక్ట్ ఇప్పట్లో సెట్స్‌పైకి వెళ్లే అవకాశం లేదని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com